316043

Reg. No. 1118, విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY. 21-4-1944 No. 18

స్వీడిష్ పార్లమెంట్ రహస్య సమావేశం

మిత్రరాజ్యాల సూచన నిరాకరింపబడెనా?

స్టాక్‌హోం, ఏప్రిల్ 19: స్వీడిష్ పార్లమెంట్ రహస్య సమావేశం నేడు జరిగింది. జర్మనీకి బాల్‌టేరింగులు ఎగుమతి నిలిపివేయాలని బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలు కోరిన కోర్కెను తిరస్కరించడానికి స్వీడిష్ ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఒక రాజకీయ పరిశీలకుడు తెలియజేస్తున్నాడు. పోట్లు పెడుకోలేదు గాని. వివిధ రాజకీయపక్షం నాయకుల ఉపన్యాసాలలో బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాల కోర్కెను తోసిరా జనాలనే ఏకగ్రీవాభిప్రాయం వినబడింది.

కొహిమామీద విమోచన ఘడియలు

ఆఖరుదెబ్బకు మిత్రసేనల ప్రబలసన్నాహాలు

బిషన్‌పూర్ రంగంలో భీకర యుద్ధాలు

కలకత్తా, ఏప్రిలు 19: కొహిమా ముట్టడి తీవ్రంగా సాగుతోంది.

ఇచ్చటనున్న మన సేనల విమోచన నిష్పాదించటానికి దిమాపూరు నుంచి మన సేనలు బయలుదేరినయి. మధ్యలో శత్రువు నిర్మించిన ముండ్లతీగెలను, రాళ్లను, తొలగించుకుంటూ వూపిరి పీల్చుకోవటానికైనా శత్రువుకు తెరపిలేకుండాజేస్తూ కొహిమాలో మనసేన లున్నచోటికి వెయ్యిగజాల్లోకి వచ్చిపడినయి. కొహిమాముట్టడి ఆరంభమైనాక మన గస్తీసేనలు ఇక్కడి సేనల కలుసుకోవటానికి ఇదే ప్రథమప్రయత్నం.

కొహిమా ముట్టడి ఇక్కట్లు

శత్రు బలాధిక్యతను తట్టుకోవటం బ్రహ్మాండంగా వుంది. కొహిమాలో వుండే వారిఅవస్థ నిజంగా వర్ణించటం మనతరంగాదు శత్రువు జలాధారమార్గాలను చేదించి తాగటానికి ముందే నీళ్లు లేకుండా చేశాడు. తినటానికితిండికూడా విమానాలు వచ్చిపడితేనే గాని ఏకాణా లేదు. పైగా పోరాట పీరులేగాక, బయటకుపోలేకపోయిన ఇతరుల అనేకమంది సంరక్షణ గూడా మనపైనే పడింది. తిండి, నీరూ, ఎల్లాగో సరిపెట్టుకు సర్దుకుపోతూంటే రాత్రింబవళ్లు అంతు లేకుండా శత్రుఫిరంగిగుండ్ల వర్షాన్ని తప్పించుకోవటం ఎల్లా? మన అగ్రసేనలు కొహిమాదగ్గర 'కొండ కెక్కి' కూర్చున్నయి. అక్కడనుంచి మన రక్షణ స్థానాలు, చుట్టూరా శత్రువ్యూహం చక్కగా కనిపిస్తోంది. మన ఫిరంగులధాటికు తాళలేకశాపోలు, రెండురోజులుగ శత్రువత్తిడి కొంచెం తగ్గింది. ఇక శత్రువుపై ఆఖరుదెబ్బ వ్యయోగానికి తరంగముంతా పూర్తి అయిపోయింది. మళ్లీ మనపట్టం మన కెప్పుడు వస్తుందా, ఆ ముహూర్తం ఎప్పుడు వస్తుందా అని నాగాకుటుంబాలవారు కాచుకూచున్నారు. అని ఆస్సాం, బర్మా రంగంనుంచి 14 వ సేన పరిశీలకుడు 17 వ తేదీన వ్రాశాడు.

కొహిమా పోరుతరహా

కొహిమా పోరు అన్ని దిశలనుంచి శత్రువత్తిడి, ప్రచండంగా వుంది. శత్రుసైనిక నిమగ్నులు విశేషంగా వచ్చి తాకుతున్నయి. పిటికి వేళాపాళా లేదా అనిపిస్తోంది. ఎల్లాంటి సమయంలో దిమాపూరు నుంచి బయలుదేరిన మిత్రసేన శత్రుసంహారం చేసుకుంటూ ఇక్కడికు చేరుకోవటం నిజంగా వర్ణప్రసాదమైంది. ఈ 14 వ సేనలో భారతవీరులూ, బ్రిటిషు వీరులూ, శత్రువుమొర్క యెత్తులను చిత్తుచేస్తూ, మధ్యలోనున్న విఘ్నాలను భగ్నంచేస్తూ, ధైర్యంగా ముందుకు దూసుకువచ్చేశారు. ముఖ్యంగా కొహిమాకు పశ్చిమదిశన పోరు ముమ్మరమైంది. ఈ ప్రక్కకొండ ఎత్తు 5,100 అడుగులు. కొండగూడా చాలా నిటారుగావుంటుంది. నివాసయోగ్యమైన బంగాళాలు అనేకం వున్నయి. ఇక్కడే మన సేనలు బలమైన రక్షణస్థానాలు నిర్మించుకున్నారు. దీని కెదురుగా కొండమీద కూర్చొని శత్రువు మన సేనల పైకి ఫిరంగులు కాలుస్తున్నాడు. ఒక వారంరోజులుగా వాడికి దేవుని కాని వాటి నన్నిటినీగూడా మనం నిస్తేజంచేశాం. 50 మంది శత్రుసైనికులు కనిపించారు. ఇంకా పోరు జరుగుతోంది. జయాపజయాలు చెప్పటం కష్టం.

టిడ్డింనుంచి ఇంఫాలుకు ఉపసంహరించుకొని వచ్చిన 17 వ ఇండియన్ డివిజన్ సేనాని మేజర్ జనరల్ డి. టి. కొవాన్.

దిమాపూరురోడ్డుపై (39 మైలురాయి) నతూర్పుదిశను ఒక పెద్దలోయ వుంది అక్కడ శత్రువు పొంచి వున్నాడు. శనివారం వుదయం వాసిభరతం పట్టించాం. టాంకుల మీంచి శతసహస్రంగా గుండ్లవర్షం కురిపించాం. కొంచెంసేపట్లో కల్లా కొండెక్కి కూర్చున్నాం; మనకి రావటానికిగాని పోవటానికిగాని ఇదొక్కటే రోడ్డు. దీన్ని వాడిచేతుల్లోంచి ఇకలాగేసుకున్నాం.

బిషన్‌పూరు ప్రాంతాన తీవ్రపోరాటం

ఇంఫాల్ మైదానానికి పశ్చిమంగా శత్రుపంచలను వుంది. బిషన్‌పూరు-సిల్చార్ రోడ్లు కంగ్వి గ్రామంనుంచి బాగా కనిపిస్తాయి. శత్రువు దాన్ని కాస్తా పట్టుకు కూచ్చున్నాడు. నిన్నరాత్రి వాడ్ని

(4-వ పేజీ చూడుడు)

ఇండియామంత్రిపదవికి అమెరితగదు

కామన్సులో పెథిక్‌లారెన్స్ ప్రకటన

లండను, ఏప్రిలు 18:

నేటిదినం కామన్సుసభలో 93 సెక్షను కాలపరిమితిని పొడిగించుటకై తేబడ్డ ప్రతిపాదనపంర్భమున ఎమెరీ ప్రసంగాన్ని ఖండిస్తూ, ఇండియామంత్రిపట్ల ఎమెరీ ప్రవర్తన అధ్వాన్నంగా వున్నదని ఫెథిక్ లారెన్స్ నిందించెను ఇండియామంత్రిపదవికి ఎమెరీ పనికిరాడని ఆయన చెప్పెను. కాంగ్రెసు నాయకులపై దుర్మార్గపోస్తే లాభంలేదని ఆయన వ్యాఖ్యానించెను.

ఇండియాలో గందరగోళాలు కాంగ్రెసు ప్రేరేపించినవని అంగీకరించడానికి వీలుగాదని సోరెన్సెన్ ప్రసంగించెను.

సోరెన్సెన్ సెక్షను 93 ప్రయోగం విషయమై ఇట్లనెను: "ఇండియాలోని 11 రాష్ట్రాలలో సెక్షన్ 93 ప్రయోగం ఇది మూడవసారి. నిజంగా ఇది తలచుకుంటే గుండెబద్దలవుతుంది. ఆరాష్ట్రాలలో చాల ముఖ్యమైన చెన్నరాష్ట్రం, బొంబాయి కూడా చేరివున్నవి. కేవలం నిరంకుశాధికారం అక్కడ చలాయింపు అవుతున్నది; మనం ఇక్కడ నిరంకుశాధికార నిర్మూలం కోసం యుద్ధం చేస్తున్నాము. ఈ తారతమ్యం పరిశీలించండి"

హిట్లర్ 55 వ జన్మదినం

జర్మన్ సైన్యానికి గోరింగ్ సందేశం

లండను, ఏప్రిలు 19:

హిట్లర్ 55-వ జన్మదినోత్సవ సందర్భంలో జర్మనుసైన్యానికి ఫీల్డుమార్షల్ గోరింగ్ యీక్రింది సందేశాన్ని అందజేశాడని జర్మను న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది:

"మన నియంత జన్మదినోత్సవ సందర్భంలో మనం ఇవ్వగల కానుక ఒకటే: జర్మనీ భవిష్యత్ క్షేమాన్ని నిలబెట్టేవరకు ఆయుధాలను కిందికి దించనే వాగ్దానమే ఈ కానుక."

జనరల్ ఫ్రాంకోద్వారా జర్మనీ సంధిబేరం?

బెర్లిన్, ఏప్రిలు 19:

సంధిమరతులు విషయమై జనరల్ ఫ్రాంకోతో మాట్లాడడానికి మార్షల్ గోరింగ్ మాడ్రిడ్ నగరం వెళ్లుతూనే వార్తలు నిజంకాదని జర్మను విదేశాంగ శాఖ ప్రతినిధి తెలియజేస్తున్నాడు. ప్రభుత్వ కార్యదర్శి అయిన ఫాన్ మిల్చ్‌ని ఇదే కార్యకలాపంలో మార్షల్ గోరింగ్ నియోగించాడనే వార్త కూడా అర్థ లేదేనని ఇకడే ప్రకటిస్తున్నాడు.

గాంధిజీఅనారోగ్యం కామన్సులో ప్రశ్నలు

లండన్, ఏప్రిల్ 19: మహాత్మా గాంధి అనారోగ్యంగా వున్నాడనేవార్తను ఇక్కడి జాతీయపత్రికలు ప్రచురించినవి. పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు మహాత్ముని ఆరోగ్యాన్ని గురించి ప్రశ్నలు వేయబడతవని యునైటెడ్ ప్రెస్ విలేకరికి తెలుస్తున్నది. మహాత్మా గాంధీని విడుదలచేయడం అవసరమని కూడా కార్మిక, లిబరల్‌పక్షంవు చెందిన అనేకమంది సభ్యులు కోరబోతున్నారు.

జాగ్రత్త: సిద్ధపడివుండండి

రెండవరంగ ప్రతిఘటనదళాలకు జర్మనురేడియో హెచ్చరిక

లండను, ఏప్రిల్ 18:

అట్లాంటికతీరంలో రెండవరంగ ప్రతిఘటనదళాలకు చెందిన ప్రత్యేక జర్మను రేడియో మంగళవారంరాత్రి ఈవిధంగా హెచ్చరికచేసింది:

"జాగ్రత! సిద్ధపడివుండండి!! ఆరు నూరైనా, నూరు ఆరైనా 1918 నాటి పరిస్థితి తిరిగి ఏర్పడకూడదు.

ఇక కొన్నివారాలలో ఏర్పడగల పరిస్థితిని ఎదుర్కొనడానికి మీరు సర్వసంసిద్ధులై వుండాలి. ఇదివరలో యెన్నడూ పోరాడనంతటి భయంకరమయిన ధీరతనిలో పోరాడవలసిన సమయం వస్తున్నది. సాహసం, సహనం ఇవి రెండే మీ సేనానులు మీకు ఇచ్చే సలహాలు. ప్రతి జర్మనీ సైనికుడు భావియుద్ధాలలో పెనుభూతం మాదిరిగా పోరాడాలి. జర్మనీసైనికులు, వైమానికులు, నావికులు (పశ్చిమరంగంలోనివారు) ఈ రేడియోవార్తలను ప్రతిరోజూ వింటూవుండాలి."

"రెండవరంగానికి ఎంతో వ్యవధిలేదు"

స్టాక్‌హోం, ఏప్రిల్ 18:

విదేశీయ పత్రికావిలేఖరులతో జర్మను మిలిటరీ ప్రతినిధి ఈవిధంగా తెలియజేశాడని బెర్లిన్ వార్తలు తెలుపుతున్నవి.

"పశ్చిమయూరప్‌పై దండయాత్రకు బ్రిటిషు, అమెరికను ప్రభుత్వం సన్నాహాలు దాదాపు పూర్తిఅయినవి. అంటే ఇక దండయాత్ర ప్రారంభం కావడానికి ఎంతో కాలం పట్టదన్నమాట."

ఆశ్చర్యకరమైన సంఘటనలు జరగడానికి కూడా అవకాశం వున్నదని చెబుతూ ఈ ప్రతినిధి "మొదటివరసలో ఆంగ్లో అమెరికను సేనలకే విజయం చేకూరవచ్చు" అని కూడా తెలియజేస్తున్నాడు.

స్టానిస్లావ్‌వద్ద పెద్దఎత్తున జర్మనుల ఎదురుదాడులు

సెబాస్టపోల్ వెలుపలి రక్షణలను సోవియట్‌సేనలు సమీపించినవి

మాస్కో, ఏప్రిల్ 19: సెబాస్టపోల్ వెలుపలి సంరక్షణల ఆవరణాన్ని సోవియటుసేనలు సమీపించినవని "ప్రావ్‌దా" పత్రిక నేడు వెల్లడిచేసింది.

నగరంలోకి క్రమంగా పోరు వ్యాపించింది. అర్ధవలయాకారమైన శత్రుసంరక్షణప్రాకారంలోనికి సోవియట్ సేనలు వెళ్లినవి.

క్రిమియాలో ఆఖరు అధ్యాయం కనుచూపుమేరలో వున్నదని రాయిటర్ స్పెషల్ డెస్పాచ్ (వర్తమానం) తెలియజేస్తున్నది.

సెబాస్టపోల్ నగరంలో మంటలు ముదుతున్నవనీ, అనేక ప్రదేశాలలో సర్వం శిథిలమైపోయిందనీ తెలుస్తున్నది. భూమ్యాకాశసముద్రమార్గాలా సెబాస్టపోల్ మృత్యుబంధంలో చిక్కివున్నది.

బాల్కన్లావానుండి వందలకొలది జర్మన్, రుమేనియన్ సైనికులు సెబాస్టపోల్‌లోకి చేరుకున్నారు. అక్కడినుంచి నావలలో తరలిపోదలచిన వారిపై సోవియట్ విమానాల అగ్నివృష్టి యథావిధిగా నిరంతరం వుండనే వున్నది.

సెబాస్టపోల్ అవస్థ

సెబాస్టపోల్ వెలుపలి జర్మన్ విమానాశ్రయాలన్నీ శత్రువుకు నిరుపయోగమైపోయినవి. అనేక ఆశ్రయాలు రవ్వలుల అధీనమైనవి. మిగతవి, రవ్వల్ విమానాల విధ్వంసక చర్యలవల్ల నాశనమైపోయినవి. అందులో ఒక్క విమానం కూడా ఎగరగలిగే స్థితిలో లేదు.

సెబాస్టపోల్‌లో ఇప్పుడు జర్మను లండే స్థావరం బహుఇరుకైనది. ఇటు 10 మైళ్లు, అటు పదిమైళ్లకు మించి వారికి జాగా లేదు.

నగరానికి ఆగ్నేయాగనల కాల్వవరకు సోవియట్ సైనికదళములు వచ్చిచేరినవి.

4 పేజీ చూడుడు

క్రిమియా నుంచి నాజీఆఫీసర్లు ఖాళీ

మాస్కో, ఏప్రిలు 20:

సోవియట్ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది:

"క్రిమియాలో మిలిగివున్న తమనివిటరీ ఆఫీసర్లను జర్మనులు విమానాల ద్వారా, నౌకలద్వారా ఖాళీ చేస్తున్నారు."

సెబాస్టపోల్ ముఖద్వారంలో రష్యనుల ప్రవేశం

లండను, ఏప్రిలు 20:

రష్యనుసేనలు సెబాస్టపోల్ ముఖద్వారంలోకి చొచ్చుకు వచ్చినవని మాస్కోనుంచి వచ్చిన కేబుల్‌వార్త తెలుపుతున్నది. మెకెంజియా కొండలు ప్రస్తుతం రష్యనుసేనల ఆక్రమణ కిందనే వున్నది.

భారతీయులకు అమెరికా పౌరసత్వం

కాంగ్రెసులో బిల్లుకు ఎక్కువప్రతిఘటన ఉండదు

వాషింగటను, ఏప్రిలు 19:

సెనేటుసభవారును, ప్రజాప్రతినిధిసభవారును త్వరలోవిచారింపనున్న ఒక బిల్లు శాసనమయితే భారతీయులు, మొదటిసారి, అమెరికా సం॥ రా॥ పౌరులను నవకాశము కలదు. ప్రతిసంవత్సరము 75 మంది భారతీయులను అమెరికాలోనికి ప్రవేశింపనిచ్చుటకును, ప్రవేశించినవారు అమెరికా పౌరసత్వమునకై దరఖాస్తులు పెట్టుకొనుటకును ఈ బిల్లు అవకాశమొసంగును.

వైనావారు అమెరికా వలసవచ్చుటవిషయమైయున్న నిర్బంధములను గతడిసెంబరు మాసమున కాంగ్రెసువారు తొలగించియుండుటచేత ఇప్పుడు భారతీయుల విషయమై చేయదలచుచున్న శాసనము నకు ఎక్కువ ప్రతిఘటన యుండదని భావించుచున్నారు.

1940 సం॥పు నేచనల్ ఆక్టు ద్వారా ప్రస్తుతము భారతదేశస్థులు అమెరికా పౌరులగుటకు వీలులేదు. 1924 సం॥పు ఇమిగ్రేషను ఆక్టునను సరించి దేశములో సంచారము చేయువారు, విద్యార్థులు, ప్రేక్షకులు మాత్రమే 'నాన్‌కోటా ఇమిగ్రెంట్లుగా' అమెరికా సం॥ రా॥ లలోనికి ప్రవేశింప వీలగును. వర్తకులు ప్రేక్షకులుగా దేశములోనికి ప్రవేశింతురు. అప్పుడప్పుడు వారు తమ వ్యాపారపోర్టులను మార్చుకొని క్రొత్తవానిని పుచ్చుకొనవలసియున్నది. ప్రస్తుతము దాదాపు 4 వేలమంది భారతదేశస్థులు అమెరికా సం॥ రా॥ లలో నున్నారు. 6 వేల మందికంటె యెప్పుడును యెక్కువగా లేకుండిరి.

బిల్లు నామోదించుటకు పత్రికలు తెలిపియుండిన నైతిక కారణములు మాత్రమేగాక, బిల్లు శాసనమగుచో అమెరికాలో జాతివిచక్షణ తీవ్రముగా ప్రబలియున్నదని జపానువారు నిరంతరముగా చేయుచున్న ప్రచారమునకు ఆధారములేకుండ బోవునని బిల్లుకు అనుకూలముగా నున్న కాంగ్రెస్ సభ్యులనుచున్నారు. (రాయిటర్)

కి॥ శే॥ డాక్టరు. సి. విజయరాఘవాచారి

దక్షిణఇండియా పితామహుని నిర్యాణం

నేలం, ఏప్రిలు 19:—

1920 సం॥రం నాగపూరులోజరిగిన కాంగ్రెసుకు అధ్యక్షులుగ నుండిన వయోవృద్ధులు, దక్షిణఇండియా పితామహులని పేర్గాంచిన డాక్టరు సి. విజయరాఘవాచారిగారు స్వగృహమున నిన్నరాత్రి 8-15 గం. ప్రశాంతంగా కాలధర్మము నొందిరి. వీరివయసు 92.

చిరకాలమునండి వీరు జబ్బుగానున్నను అవసానకాలం సమీపించినదని సూచన లేమి లేకుండెను. మధ్యాహ్నం 2 గం॥ల వరకు కుమార్తెకు గుర్తించగల్గి యుండిరి. వీరికి ఒక్కకుమార్తె, ఒకమనుమడు, ఇరువురు మనుమరాండ్రు గలరు.

సి విజయరాఘవాచారిగారు నేలంలో వకీలుగానుండి స్థానికసంస్థలందు, హిందూ

మహాసభ, కాంగ్రెసు ఉద్యమములందు పాల్గొని నాయకులై 1920 సం॥మున నాగపూరు కాంగ్రెసుకు అధ్యక్షత వహించిరి. కాంగ్రెసు ఆదిపురుషులలో నొకరు. కాంగ్రెసు నిబంధనావళిని వ్రాయుటకు 1887 లో నూడవ కాంగ్రెసువారు నియమింపబడిన ఉపసంఘమునందు సభ్యులుగ నుండిరి 1899, 1900 సం॥ లందు కాంగ్రెసు స్థాయిసంఘ సభ్యులుగ నుండిరి. ప్రతియేడు కాంగ్రెసు మహాసభల చర్చలందు అతిశ్రద్ధగ పాల్గొనుచుండిరి. కలకత్తాలో 1906 జరిగిన 22 వ కాంగ్రెసులో పర్మనెంటు సెటిల్‌మెంటు తీర్మానమును ప్రతిపాదిస్తూ యీయన భూమిపన్ను అర్ధ అనే అభిప్రాయాన్ని ప్రతిఘటించెను. "ఇండియాలోని భూమి యెప్పుడును రాజుగారిది కాదు. ప్రపంచములో పుట్టినవారిదే ప్రపంచమని ఋషులనూక్తి. కృషిచేసిన వారిది భూమి. రాజు సంరక్షకుడు. అని ఆయన అభిప్రాయం. అమృతసరు కాంగ్రెసులో ప్రజల ప్రధాన హక్కుల గూర్చి గొప్పఉపన్యాస మొనరించిరి.

సుమత్రాపై దాడి

లండను, ఏప్రిలు 20:

బ్రిటిష్ నౌకాశాఖ ప్రకటన: సుమత్రా దీవి ఉత్తరాగ్రాన వున్న సబాంగ్ రేవుపై ఏప్రిల్ 19వ తేదీన మిత్ర నౌకాదళం జయప్రదంగా దాడి జరిపినది. అడ్మిరల్ సర్ జేమ్స్ సోమర్‌విల్ ఈదళంపై అధ్వర్యం వహించాడు. మిత్రదళానికి నష్టం సంభవించలేదు.

వెంకటగిరి జమీందారీ చెరువు రిపేరు

ప్రభుత్వము జరిపి ఎస్టేటునుండి ఖర్చు వసూలు చేయుదురు

కొత్త ఇరిగేషన్ చట్టంక్రింద చిత్తూరుజిల్లా కలెక్టరు ఉత్తరువు

చిత్తూరు, ఏప్రిల్ 10:

మద్రాసు ప్రభుత్వమువారచే క్రొత్తగా అమలులోనికి తేబడిన మద్రాసు ఇర్రిగేషన్ అభివృద్ధిచట్టము (1943 వ సంవత్సరపు 18 వ నంబరు ఆక్టు)క్రింద రాజధానిలో మొట్టమొదటి చర్య చిత్తూరు జిల్లా కలెక్టరుగారు శ్రీ ఎ. ఆర్. సి. చెట్టులేకు ఐ. సి. యస్. గారిచే గత వారమున గావింపబడినది.

కాళహస్తి తాలూకాలోని మంగాసెల్లూరు చెరువుక్రింద సుమారు ఎనిమిది వందల పల్లపుభూమి గలదు ఈ చెరువుకట్ట రమారమి మూడు మైళ్ల పొడవుగల్గి మూడు మైళ్ల లేడియస్‌లోనుండి వరవుగల్గియున్నది. ఈ చెరువువరవు కాల్వ తెగిపోయి నీళ్లు కాటూరికంకలోనికి పోవుచున్నవనియు, చెరువుకట్ట మిక్కిలి అపాయకరస్థితిలో నున్నదనియు, తూములు సరియైన స్థితిలో లేవనియు, చెరువును సరియైన స్థితిలోనికి కొనివచ్చినచో యీకరువు రెండు వందల ఎకరముల భూమిని క్రొత్తగా సాగుక్రిందికి తీసుకొనివచ్చుటకు అవకాశమున్నదని, మంగాసెల్లూరునకు భూస్వామియగు వెంకటగిరి మహారాజాగారికి ఎన్నిమార్లు మొరపెట్టుకొన్నను పీరు రిపేర్లు గావించలేదనిన్నిమంగాసెల్లూరు రైతులు మద్రాసు ఎస్టేటుల్యాండు ఆక్టుక్రింద 1942 వ సంవత్సరము ఆగస్టునెలలో ఒక పిటిషన్ దాఖలుచేసినారు వెంకటగిరి రాజాగారు చెరువు మంచిస్థితిలో నున్నదనియు, రిపేర్లు అవసరములేదనియు కౌంటరు దాఖలుగావించినారు. జిల్లాకలెక్టరుగారివద్ద విచారణలో రైతులపక్షమున చిత్తూరు అడ్వొకేటు శ్రీ పి. శ. సుందరముదలియారగారున్నూ, వెంకటగిరి రాజాగారి పక్షమున శ్రీ టి. కె. వీరరాఘవాచారిగారును వాదించిరి.

అందుపై కలెక్టరు వారు చెరువుకు కావలసిన ప్రతిరిపేరు ఐటమును పరిశీలించి 1-9-44 తేదీలోపుగ తన నోటీసులో కనినపరచిన రాజాగారు చేయునట్లు హుకుమియిచ్చినదిగా రాజాగారికి నోటీసు నిచ్చినది. రాజాగారు రంగుకు తృప్తిగల సమాధాన మివ్వనందుచే గత వారమున జిల్లాకలెక్టరుగారు మంగాసెల్లూరు చెరువుకావలసిన రిపేర్ల వివరమును పంపుచు ఆ పనులను గవర్నమెంటు యింజనీరింగు డిపార్టుమెంటు ద్వారా పూర్తిచేయించవలసినదనియు, కాలవ ఖర్చులను జమీందారుపద్దనుండి ప్రభుత్వము వారు వసూలు చేసుకొనవలసినదిగాను ఉత్తరువులను గావించిరి. వ. వి.

వేవేలు ఖరేల కృషిఫలితం

దక్షిణఆఫ్రికాజాతి విభేదచట్టం రద్దు: ఢిల్లీవర్గాల హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిలు 19: దక్షిణాఫ్రికాలో జాతివిభేద శాసనం (సెగ్రెగేషన్ ఆక్టు) ఉపసంహరింపబడడం లార్డు వేవెల్ రాజకీయఖైదీలకు ఒక విజయమేనని ఇక్కడ అంటున్నారు. ఈ సమస్య విషయంలో డాక్టరు ఖరేగారు మాపిన పట్టుదల కూడా అభినందింపబడుచున్నది.

జాతివిభేదచట్ట ఉపసంహారవార్త విన రాగానే ఇక్కడ అన్నిరంగాలవారూ హర్షించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ప్రతీకార చర్యలు జరపడం అవసరమని భారతదేశంలోని వివిధవర్గాలవారు కోనస్పష్టికి బైప్రాయి లార్డు వేవెల్ బాయబారి విధానాన్నే అవలంబించారు ఈ విధానాన్ని అనుసరించినందు ఫలితం చేకూరింది. ఏరకమైన జాతివిభేదవర్ధనలను ఇండియా ప్రభుత్వం సహించదనీ, బ్రిటిషు సామ్రాజ్యంలోగాని, మాతృదేశానికి వెలుపలగాని భారతీయులకు ఏరకమైన అవమానంజరిగినా దాన్ని తొలగించడానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తుందని ఇక్కడ తెలియజేస్తున్నది. జాతివిభేదచట్టరద్దుయత్నంలో భారతప్రజల ఏకగ్రీవ కాంక్షకూడా లార్డు వేవెల్ విజయసాధనకు కొంతవరకు కారణమనే చెప్పాలి దక్షిణాఫ్రికాలో నివాసము ఏర్పాటు చేసుకున్న భారతీయులు యథేచ్ఛగా ఒడంబడికను చేసుకోగల సౌకర్యం కలిగినందుకు ఇక్కడి అధికారవర్గాలవారు సంతోషాన్ని తెలియజేస్తున్నారు ఈ పాటి విజయంతో భారతీయుల సంతృప్తిపడి వూరుకోడానికి వీల్లేదనీ, దక్షిణాఫ్రికాలో సంపూర్ణపౌరసత్వాన్ని వారికి సమకూర్చను సాధించుకోవాలనీ సూచించబడుతున్నది

దక్షిణాఫ్రికాలోని భారతీయుల సాంఘిక, ఆర్థిక, అభ్యున్నతిని సాధించడము, భారతీయుల క్షేమంనిమిత్తం అక్కడి ప్రభుత్వంచేత కృషిచేయించడము కూడా ఇండియా ప్రభుత్వం వారి లక్ష్యాలై వున్నవి.

వధువు కావలెను

భరద్వాజగోత్రమునకు చెందని ఒక బ్రాహ్మణ బాలిక. వివాహమునకు కావలెను. ఆరుచేలని యోగ్యుడైనచో మంచిది. వరుడు ఎం. ఏ. చదివిన యువకుడు. రెండవ పెళ్లి. విడ్డలు లేరు. వర్మనెంటు సర్వీసు. నెలకు జీతము రు 120/-లు. మంచి పురోభివృద్ధికి అవకాశాలు వున్నవి. జాబులు రహస్యముగా పుంచబడును. వివరములకు బోర్ నెం. 22/37, అనంతంపేట, బెజవాడ.

గొప్పయింటి దత్తస్వీకారము

రేపల్లెతాలూకా ఆరేపల్లి అగ్రహారములో శ్రీ॥ శ్రీ॥ పొన్నపల్లి పెదరామస్వామిగారి భార్య మహాలక్ష్మమ్మగారు పొన్నపల్లి చిన రామస్వామిగారి తృతీయ పుత్రుడు చి॥ అన్నేశ్వర సోమయాజులను 12-3-44 తేదీన దత్తపుత్రునిగా స్వీకారము చేసుకొని మహా వైభవముగా దత్తహోమాది క్రియలు జరిపినారు.

(సం.) పొన్నపల్లి రామయ్య,
ఆరేపల్లి అగ్రహారం, 14-3-44.

నోటీసులు

విజయనగరం డి॥ ము॥ కోర్టులో
O. S. 6/1944

వా॥:-శేఠ్ సాలిగ్రాం లక్ష్మీచంద్ నత్తానీ.
ప్రతివా॥:-ఘండికోట వెంకటసుబ్బారాయుడుగారు.

పై నెంబరు వాది ప్రతివాదిపైని ప్లయింటు పరిహారం నిమిత్తం దావా చేశెను. సదరు దావాలో ప్రతివాదికి గల ఆక్షేపణలు తెలియచేసుకొనే నిమిత్తం 22-4-44 తేదీకి వాయిదా పడివున్నది. ప్రతివాదికి ఆక్షేపణ వున్నయెడల 22-4-44 తేదీని పగలు 11 గంటలకు ముద్దాన గాని వకీలు ద్వారా గాని సదరు కోర్టులో హాజరై మనవిచేసుకోవలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమందు విమర్శించి తీర్మానం కావబడును.

(సం.) ఎం. రామారావు,
బి. ఏ. బి. ఎల్., వాది తరఫు వకీలు.

ఆంధ్ర యూనివర్సిటీ - గుంటూరు

మద్రాసుప్రెసిడెన్సీ, మరియు స్వదేశ సంస్థానములలో 1945 సం॥ పరీక్షలకు తెలుగు, ఉర్దు, ఒరియా భాషలలో, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షాగ్రంథములను విక్రయించుటకు, బెజవాడలోని మెసర్స్ వెంకట్రాం అండ్ కో, బుక్ సెల్లర్సును (బ్రాంచీలు: మద్రాసు, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, పాలకొల్లు) గుంటూరు ఆంధ్రయూనివర్సిటీవారు, సోల్ ఏజంట్లుగా నియమించియున్నారు. వ్యాపారములో డీలర్లకు దిగువ తెలిపిన డిస్కౌంట్లు యివ్వబడును.

ఒకేసారి	రు 25 మొ॥ ఈ 50ల ఆర్డర్లకు	1%
,,	రు 50 మొ॥ రు 100ల ,,	1½%
,,	రు 100 మొ॥ రు 200ల ,,	2%
,,	రు 200 అంతకుపైన	2½%

(అనుమతితో)
కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్.
ఆంధ్ర యూనివర్సిటీలీనీను, గుంటూరు
17-4-44

వేలము నోటీసు

శ్రీ వల్లంపట్ల యెస్టేటు జమీందారిణి గారికి జిరాయితీ హక్కుభుక్తములుగల యీ దిగువ నమోదు చేయబడిన భూములు ది 6-5-44 తేదీన మధ్యాహ్నం 2 గంటలు లగాయితూ నూజివీడులో శ్రీ మీర్జాపురం వారి బంగాళాలో శ్రీవారి పుత్రర్యులకు లోబడి వేలం చేయబడును. కావలసినవారు ఆ తేదీని వేలంపాటకు హాజరై పాటపరతులకు లోబడి పాట పాడుకోవలయును.

భూములనుగురించిన యితర వివరములు యీ దిగువ గంతకము చేసినవారి ఆఫీసు గవర్నరుపేట బెజవాడలో కనుగొనవచ్చును.

1. గన్నవరంతాలూకా వోగిరాల మామూలు పల్లం యు 65-93 శె
2. గన్నవరం తా॥ పల్లంరామన్నగూడెం బాపత్తు పల్లం యు 21-04 శె
3. నూజివీడుతాలూకా గుల్లపూడి చెర్వుక్రింద మాగాని యు 18-00 శె
   మెరక యు 0-82 శె
   యు 18-82 శె
4. నూజివీడుతా॥ పామర్రుతుంగూడెం చెర్వుక్రింద మామూలుపల్లం యు 10-96 శె
   బాపత్తు పల్లం యు 12-67 శె
   మెరక యు 6-94 శె
   యు 30-57 శె

(1) పాట పాడదలచినవారు రు 100 లు ధరావతుపుంచి పాట పాడవలయును.

(2) పాట ముగించగానే జయముపొందిన పాటదారు పాటమొత్తంలో ప్రథమ ధరావతు కలుపుకొని ¼ వంతు చెల్లించవలెను.

బెజవాడ 17-4-44
(సం.) ఎమ్. వెంగారెడ్డి,
లీగల్ అడ్వయిజరు,
వల్లంపట్ల గన్నేరా యెస్టేటులు.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ త్రయో॥
1944 సం॥ ఏప్రిల్ 21 శుక్రవారం
సూ॥ త్ర ఉ 7-24 న తె 5-8 ఉభా
ప 12-13 వర్జ్యం రా 11-30 మొ 1-0 శు.
బ॥ అమా॥ ఏప్రిల్ 22 శనివారం
శ॥ అమా 3-10 తెవరి ప 10-49 వర్జ్యం
తె 5 51 మొ

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర బ॥ త్రయో॥
శుక్రవారము

'వెగ్గింగు' శాసనానికి స్వస్తి!

నెల్లూరునందు భారతీయుల నివాస సమస్యనుగురించి దక్షిణాఫ్రికాప్రభుత్వమంత్రి క్లార్ కన్సన్ గారు ప్రకటించిన సూచనలు "గ్రుడ్డిలోమెల్ల" అని మాత్రమే చెప్పవచ్చును. దక్షిణాఫ్రికా శాసనసభవారిదివరకు గావించిన 'వెగ్గింగు' శాసనముక్రింద, నేటాలు పట్టణములందును, పల్లెలందును గూడ, భారతీయులు, తమకు ప్రత్యేకింపబడిన ప్రదేశములందు తప్ప, శ్వేతజాతులు వసించు ప్రాంతములలో నివేశనముల కొనరాదు, ఇండ్లు కట్టుకొనరాదు. నివసింపరాదు.

క్లార్ కన్సన్ గారి ప్రకటనయందు భారతీయులు మురిసిపోదగినది గాని, దక్షిణాఫ్రికా భారతీయుల కడగండ్లు ఇంతలో తొలగిపోవునను ఆశారేఖలు గాని ఏమియు గనుపింపవు. భారతీయ సమస్యను పరిష్కరింపవలెననని ప్రభుత్వము నకే మాత్రముద్దేశమున్నను, ఈ లైసెన్సింగు బోర్డులగూడ నియమించుటకు దలపెట్టకపోవలసినది. వెగ్గింగు శాసనము గాక, భారతీయుల నవమానపరంపరలకు గురిచేయు శాసనములను నిబంధనలును ఇంకను, ఎన్నియో గలవు. వర్తకపు లైసెన్సింగు నిబంధనవలన, ఇతర పౌరులవలె భారతీయులు స్వేచ్ఛగ వర్తకమొనర్చుకొనుటకు గూడ వీలులేకుండ చేయబడెను. వీని నన్నిటిని మించినది, భారతీయులకు స్థానికసంఘములుండు గాని, రాష్ట్రీయ, కేంద్ర శాసనసభలందుగాని, ప్రాతినిధ్యము లేకుండజేసి ప్రాథమిక పౌరస్వత్వములైనను లేకుండజేయుట. ఈ లోపమును సవరించి, శ్వేతజాతులతోబాటు భారతీయులకు గూడ సమానపౌరస్వత్వములనొసగిన గాని, దక్షిణాఫ్రికాలో భారతీయసమస్యను పరిష్కరించుటకు సరియగు ప్రయత్నములు జరుగునవకాశములు గనుపింపవు. శ్వేతజాతులు తమ జాతీయ దురహంకారమును వదలుకొని, దక్షిణాఫ్రికాయందలి స్థిరనివాసుల నందరను, అందుముఖ్యముగ భారతీయులను, సంపూర్ణమగు పౌరులుగ పరిగణించుటకు సిద్ధపడవలెను. శ్వేతజాతులయందట్టి హృదయ పరివర్తనము జరిగినగాని. భారతసమస్య పరిష్కారమగునని నంతసించుటకు వీలు లేదు. అంతవరకును దక్షిణాఫ్రికాయందలి శ్వేత, శ్వేతేతరజాతులకు సంఘర్షణలు తప్పవు. అవి ఒక్క దక్షిణాఫ్రికాయందలి ప్రజాశాంతినే గాక ప్రపంచశాంతికి గూడ ప్రమాదము గల్గించుచునే యుండును.

ఆంజియోతీరంలో ఎదురుదాడులనిరోధం

లండను, ఏప్రిలు 19:

ఆంజియోతీరంలో మిత్రబల ఫిరంగిదళములు నాల్గు శత్రుయెదురుదాడులను జయప్రదముగా నిరోధించినవి.

టిర్రేనియన్‌కోస్తాలో ఫిరంగిదళ చర్యలు కొంచెం అధికమైనవి.

కస్సీనో, ఏడియాటిక్ కక్ష్యలలో అప్పుడప్పుడు గస్తీదళచర్యలు, ఫిరంగిదళ చర్యలు అధికమైనవి.

జనాబ్ జిన్నా 'కొరకరాని కొయ్య'

ముస్లింలీగునాయకుని విషయమై సి. ఆర్. కు జ్ఞానోదయం

జిన్నా సి. ఆర్. సమాలోచనల నిష్ఫలపరిణామం

[నాజీ నియంత హిట్లరు అధికార ప్రాబల్యానికీ, ముస్లింలీగు నియంత జిన్నా అధికార ప్రాబల్యానికీ మధ్య సామ్యంవున్నదని "ఈస్టర్న్ ఎకానమిస్టు" పత్రికలో "అర్గస్" అనే పేరుతో ఒక వ్యాసకర్త "ఢిల్లీ డైరీ" అనేశీర్షికక్రింద వ్రాస్తున్నాడు. మొన్న ఢిల్లీలో జనాబ్ జిన్నాతో జరిగిన సమాలోచనల ద్వారా రాజాజీ ఇదివరలో పెట్టుకున్న అనేకభ్రమలన్నీ తొలగిపోయినవని కూడా ఈవ్యాసకర్త తెలియజేస్తున్నాడు. ఈ వ్యాసంలోని ప్రధానాంశాలు ఇవి:]

"జనాబ్ జిన్నాతో నేను జరిపిన సంప్రదింపులద్వారా ఏ విధమైన చెప్పదగిన ప్రయోజనం చేకూరలేదు." అని రాజాజీ సమాలోచనల అనంతరం తెలియజేశాడు. రాజాజీచేసిన ఈప్రకటననుబట్టి రాజకీయ వర్గాలవారు "జిన్నా కొరకరానికొయ్య" అనుకున్నారు.

రాజాజీపెట్టుకున్న ఏవేవో పాత్రలన్నీ ఈవిధంగా తొలగిపోయివుంటవని చెప్పవచ్చు.

స్వయంనిర్ణయాధికారం మీకు (ముస్లిములకు) ఇస్తామనీ, ఆతర్వాత ప్రజానిర్ణయాన్నిబట్టి భారతఫెడరల్ యూనియనులో వుండడమా, మానడమా అనేనివియాన్ని తేల్చుకోవచ్చుననీ ఒకప్రకటన చేస్తే, జిన్నా సంతృప్తిపడతాడని రాజాజీ అనుకున్నాడు. స్వయంనిర్ణయాధికారం కావాలని పోరడంలో ఆక్షేపమీ లేదని రాజగోపాలాచారిగారు అభిప్రాయపడ్డారు. స్వయంనిర్ణయాధికారం వుండవలసిందేనని సూచిస్తూకూడా వీరు మద్రాసులో ఉపన్యసించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఈ సూచనను తోసిరాజన్నది. అంతటితో రాజాజీకి కొంచం మనస్తాపం, జిన్నాకు ఆగ్రహం కలిగినవి.

ఈ పరిస్థితి ఫలితంగా రాజగోపాలాచారిగారు కాంగ్రెస్‌నుంచి విడిపోయారు. కాంగ్రెస్‌తో సంబంధం వదులుకుంటే లీగ్-కాంగ్రెసుల మధ్య యథేచ్ఛగా మధ్యవర్తిత్వం జరపవచ్చునుకదా అని మాజీ కాంగ్రెస్ ప్రధాని అనుకున్నాడు. రాజాజీ అంటే మహాత్మునికి ఎంతో విశ్వాసం వున్నమాట నిజం; మహాత్మునికి ఆయన కుడిభుజమనే చెప్పాలి. ముస్లిములకు న్యాయం జరగడం అవసరమని ప్రచారం చేయడంద్వారా రాజాజీ అటు జిన్నా విశ్వాసానికి కూడా పాత్రుడైనాడు. అంచేత, ఇటు గాంధీని, అటు జిన్నాను ఉభయులను, కూడదీసుకువచ్చి, సఖ్యత కలుగజేద్దామని రాజాజీ ఆశించాడు. ఇంతకుపూర్వం వైస్రాయిగా వున్న లార్డు లిన్లిత్‌గో మహాత్మునితో సంప్రతించి నివ్వవలసిందని రాజాజీ కోరితే, వీల్లేదని సమాధానం ఇచ్చాడు. ప్రెసిడెంట్ రూజ్వెల్టు తరఫున ప్రత్యేక ప్రతినిధిగా వచ్చిన విలియం ఫిలిప్స్‌చేత కూడా గాంధీజీని చూడ నివ్వరలసిందని రాజాజీ మొదలైనవారు వైస్రాయిని అడిగించి చూశారు. గాంధీజీ ఫిలిప్స్ కలుసుకోడానికి కూడా ప్రభుత్వం ఒప్పుకోలేదు.

ఈ పరిస్థితి ఇలా వుంది కదా, ఇందులో తప్పు ఒక్క ప్రభుత్వానిదేనా? జిన్నాతో సంప్రతింపనాలని తనకున్నట్లు మహాత్ముడు కూడా జిన్నా పేరట ఒక లేఖ వ్రాశాడు జనాబ్ జిన్నా తనమాటకు తానే భిన్నంగా ప్రవర్తించాడు. ఢిల్లీలో ముస్లింలీగ్ మహాసభ జరిగినప్పుడు జిన్నా చెప్పిందొకటి, చివరకు చేసింది మరొకటి అయింది. జిన్నా దేశభక్తిలో నిజాయితీ, చిత్తశుద్ధి వున్నవని నమ్మినవారిని అప్పటి జిన్నావైఖరి దిగ్భ్రమ పరచింది.

ఏదో విధంగా ముస్లిలీగ్ నాయకుణ్ణి దారికి తీసుకురాలేకపోతానూ అని రాజాజీ నమ్మకం. అంచేతనే ప్రయత్నాలను విరమించాడు కాడు. ఇటు కాంగ్రెసుకు, అటు ముస్లింలీసుకు కూడా గౌరవప్రదంగా వుండే పరిష్కార విధానం గాంధీజీతో తాను (జిన్నా) సంప్రతిస్తే కుదిరి తీరుతుందని రాజాజీ జనాబ్ జిన్నాకు బహుశా చెప్పివుండవచ్చు. కాంగ్రెసు నాయకునితో సంప్రతింపులు జరపడానికి ఇతర ప్రయత్నాలన్నీ విఫలమైనవి కాబట్టి, జిన్నాద్వారా ప్రయత్నం జరగడం మంచిదని కూడా రాజాజీ అనుకొని వుంటాడు.

గత వారం జరిగిన సమాలోచనలలో జిన్నా ఇట్టి రాయదౌత్యాలవల్ల విసుగుపుట్టి ఉరినికనబడినట్లు తెలుస్తున్నది పాకిస్థాన్ సూత్రాన్ని కాంగ్రెస్ నిరాక్షేపణగా ఆమోదించాలని, పాకిస్థాన్ ఆచరణ విధానాన్ని ఉత్తరోత్తరా తన ఇష్టంవచ్చినట్లు తనను నిర్వహించుకో నివ్వాలనీ జిన్నా ఉద్దేశం.

యుద్ధ సమయంలో పనిచేసే మిశ్రమ ప్రభుత్వ స్థాపనపట్లకూడా జిన్నాకు అనుకూలభావంలేదు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లని జిన్నావాదన; తన పంతం నెగ్గితీరాలి. ఇక నీకూ నాకూ "రామ్! రామ్!!" అని రాజాజీ జిన్నాకు తన అభిప్రాయాలన్నిటినీ చెప్పినప్పుడు జిన్నా బహుశా నివ్వెరపోయి వుంటాడు.

జిన్నావల్ల జాతీయసమస్య పరిష్కారం కాదని లెక్కకట్టినవాడు బహుశా రాజాజీయే కాడు; చివరకు ఇండియాప్రభుత్వం కూడా అదేపని చేసింది. యుద్ధగమనం అటో ఇటో తేలకుండా, పరిస్థితి ఆగోచరంగా వున్నన్నిరోజులూ, జిన్నా ప్రభుత్వానికి ఉపయోగపడ్డాడు. ప్రభుత్వం జిన్నాను ఉపయోగించుకోవడమేగాక, కాంగ్రెస్ కోర్కెను తిరస్కరించింది కూడా. భారత సమస్యా పరిష్కారానికి అడ్డువస్తున్నదని బ్రిటిషు సామ్రాజ్యవాదం కాదని బాహ్యప్రపంచానికి తెలియచేయడమే ప్రభుత్వం చేసిన ఎత్తులోని ఉద్దేశం.

ఈ ప్రపంచయుద్ధంలో తలమునిగి తాటిప్రమాణంగావున్న మిత్రరాజ్యాలకు భారతరాజ్యాంగ సమస్యారామయంలో బ్రిటిషువారి అభిప్రాయాలేమిటి, భారతీయుల అభిప్రాయాలేమిటి అని జాగ్రత్తగా పరిశీలించడానికి వ్యవధే లేకపోతున్నది.

పాకిస్థాన్ కు మూలకందమనదగినపంజాబ్ పట్టణంలో జనాబ్ జిన్నా ప్రారంభించిన "దాడి" వల్ల జిన్నా పట్టి నష్టజాతకుడు సుమా అని ప్రభుత్వం పైతం ఉద్దేశపడుతున్నది పంజాబ్ యూనియనిస్టు ప్రభుత్వం అతి జయప్రదంగా పనిచేస్తున్నదని వైస్రాయి శ్లాఘించాడు.

హిట్లర్ నాయకత్వం లోకి రావడానికి, జిన్నా నాయకత్వంలోకి రావడానికి మధ్య సామ్యంవున్నది. "ఫేసిజం" కారణంగా, బ్రిటన్ రష్యాలు ఏకమైనవి లీగ్ ఆధ్వర్యంకింద ఫేసిస్టు నియంతృత్వ స్థాపనకు జిన్నా చేస్తున్న కృషిని బ్రిటిష్‌వారు, రాజాజీ కలసి ప్రతిఘటిస్తున్నారు. ఐతే ఉభయుల దృక్పథాలు వేరుకావచ్చు.

పంజాబు యూనియనిస్టుపక్షం బ్రిటిష్ వారు సృష్టించింది. ఇది రాజకీయ నినాదాలవల్ల అంతమయేదికాదు. ముస్లింలీగ్ పాలనకంటే యూనియనిస్టుపార్టీ పాలన అంటేనే పంజాబు ప్రజలకు ఇష్టం.

రాష్ట్ర సరిహద్దులను మార్చడం మాత్రమే అయితే, పంజాబులోని సిక్కులూ, హిందువులు పాకిస్థాన్ పట్ల విముఖులుకారు. దేశసుస్థిరస్వయాధీనానికి ఏ విధమైన భంగమూ లేకపోతే సరి, పంజాబు ప్రజలు దేనికైనా ఇష్టపడతారు. సరిహద్దురాష్ట్రం భారతదేశానికి చరిత్రాత్మకమైన ముఖద్వారం. దాన్ని భద్రంగాకాపాడుకోవడం భారతీయులకు అవసరం. ఆ ప్రాంతం బ్రిటిషువారికి ఒక ఆయువుపట్టు. పంజాబ్ రాష్ట్రం సామ్రాజ్య సైనికసమీకరణకు ఒక ప్రముఖస్థానం. పంజాబురాష్ట్రం లేకపోతే లంగరులేనిపడవలాంటి జనాబ్ జిన్నా ఈయుకాయింపును, ఈయుక్తినీ మాని, ఇతర సాధనాన్ని ఉపయోగించాలి.

బర్మాయుద్ధ వార్తలపై సెన్సార్ నిబంధనలు

కామన్సులో రెండు ప్రశ్నలు

లండను, ఏప్రిల్ 19:

ఇండియాలో 'సెన్సార్ షిప్' పద్ధతిని గురించి బ్రిటిష్ పార్లమెంటులో రెండు ప్రశ్నలు రాబోతున్నవి. బర్మాప్రదేశం నుంచి తాము పంపుతున్న వార్తలను మిలిటరీ అధికారులు సెన్సార్ చేస్తున్నందుకు అక్కడి బ్రిటిషు యుద్ధవార్తాలేఖరులు తీవ్రమైన ఆక్షేపణలు చలియజేశారు. ఈ విషయమై యుద్ధమంత్రి ఏదైనా ప్రకటన చేయబోతున్నాడా అని కామన్సుసభ్యుడు జార్జి స్ట్రాస్ ప్రశ్నిస్తాడు. ప్రస్తుత సెన్సార్ నిబంధనలను మార్చడానికి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకుంటుందా అని సోరెన్సన్ కూడా ప్రశ్నిస్తాడు.

కాలక్షేపం

తిరుపతికొండమీద వెలసివుండే శ్రీ వేంకటేశ్వరుడు స్వయంభువని పురాణప్రశస్తి. అష్టాదశ పురాణాల్లో పదకొండు పురాణాలు వేంకట నాథుణ్ణి ప్రత్యక్షదైవంగా పేర్కొన్నవి. క్రీస్తు పుట్టటానికి పూర్వంనుంచే తిరుపతి పుణ్యక్షేత్రంగా పరిగణించబడుతున్నట్టు పురాణాలు సాక్ష్యమిస్తున్నవి. క్రీస్తు శకం ఎనిమిదో శతాబ్దం మొదలు, అనగా కనీసం 1200 సంవత్సరాలనుంచి తిరుపతి దివ్యక్షేత్రంగా భాసిస్తున్నట్టు చారిత్రకప్రమాణాలు కనిపిస్తున్నవి.

* * *

అంతకు పూర్వంమా పేమోగాని, కనీసం ఈ పన్నెండువందల యేండ్లుగా ఎన్నడూ జరగని విప్లవకరమైన మార్పొకటి శ్రీ తిరుపతి వేంకటేశ్వరుల (కింకరేంద్ర ఘటావంచానన శతావధాని కవిచక్రవర్తులు కారు!) జీవితంలో మొన్న జరిగింది. ఈ పన్నెండు వందల సంవత్సరాలుగా పీఠమూ ఎన్నింటలమంది, ఎన్నికోట్లమంది భక్తులు కొండనెక్కి ఏడుకొండలవాణ్ణి సేవించి వుంటారో ఎవరు చెప్పగలరు? అసంఖ్యాకమైన ఈ భక్తకోటి యావత్తూ కాలినడకనుగానీ, డోలీలమీదగానీ, అరోహణ, అవరోహణలను నిర్వహించి అతిప్రయాసమీద దేవుణ్ణి చూడగలిగేవారు.

* * *

ఇంజనీయరు నాగేశ్వరయ్యగారి ధర్మమా అని, తిరుపతికొండకు రోడ్డు వెయ్యడంలో ఏడుకొండలన్నా ఏకకొండగా మారిపోయినవి. అన్న లీయేడుకొండలూ అదిశేషుడి యేడు శిరస్సులనీ, ఈయనగారిరోడ్డు మహేంద్రగిరి అనీ, నడుము శ్రీ శైలమనీ పురాణప్రసిద్ధి. ఓకవైపు సముద్రం యెల్లగా పెట్టుకున్నట్టయితే, ఇంచుమించు ఈమూడు కొండలకూ మధ్యనుండే దేశం ఆంధ్రదేశమని తేలుతుంది. నేటి తమిళదేశం లోదంటూ వాదిస్తున్నారు, తిరుపతి చరిత్ర రాసిన వాళ్లదు యస్. కృష్ణస్వామయ్యంగారు కూడా ఈ వాదాన్ని బలపరిచారు. ఈ వాదంలో సారం మొంతవరకుందో మల్లంపల్లివారికీ, మారేడుమందవారికీ, కాస్త తీరుబడిపుంటే భావరాజువారికీ, ఈ మొదలైన చరిత్ర పరిశోధకులకు వదిలేసి, నాలాటి సామాన్యులు సంచేహానివృత్తి చేసుకునేందుకు మాత్రం ఒక సలహా చెబుతాను.

* * *

'కౌలక్యాచియం' లో తమిళ పెద్దలు తిరుపతిని గురించి ఏమి రాసినప్పటికీ, తిరుపతిలోగానీ, తిరుపతికి చుట్టుపక్కల పరిసరాల్లో దూరంలోగానీ ఎక్కడా తెలుగురాని పురుగంటూ లేదు. సాక్షాత్తూ తిరుపతిలో బ్రాహ్మణుల్లో అయ్యంగార్లే పొర్తిమంచోటప్పితే తక్కిన ప్రజలందరూ తెలుగు మాతృభాషగలవారే. వీరంతా అనాదిగా, పిరి తాత ముత్తాతల నాటినుంచీ ఇక్కడ కాపరం చేస్తున్నవారే గాని, ఈ మధ్య కొత్తగా ఈ దేశంలో అంటుదొక్కబడినవాళ్లు కారు. చెయ్యేండ్లకు పూర్వం తమిళగ్రంథాల్లో చేసిన వర్ణనల సంగతేలా వున్నా, శతాబ్ది తిరుపతి తెలుగుగడ్డ కాదని వాదించేవారు కళ్లుంటే చూడలేనివారు.

* * *

ఈ వాదం మన కంత ప్రస్తుతం కాదు. ఇంతకూ నేను చెప్పవచ్చింది ఘాటురోడ్డు పడటంతోటే ఇదివరకున్న ఏడుకొండలూ ఏకమైనవని. రోడ్డు వెయ్యడంచేత మునిసీ ముతకా, బర్రా, బడుగూయావన్నందీ ప్రయాసలేకుండా బస్సులు, మోటార్లమైన కొండపైకి పోగలుతారన్నమాట వాస్తవమే గాని, నా మట్టుకు నాకు ఒక్కొక్క కొండే ఎక్కిదిగుతూ, నడవలేక మధ్యమధ్య మజిరిల్లో ఆగుతూ, తోవేచ్చే వాళ్ళనుమాని మళ్ళీ కొంచెం పుత్సాహం తెచ్చుకుంటూ, నోరారా గోవింద సంకీర్తనం చేసుకుంటూ కాలినడకను కొండెక్కటంలో వుండే ఆ ఆనందం, —తాకికనే, కాసిండి, అ రాకి కనే కాసిండిది — మోటారెక్కి పోవటంలో కనిపించలేదు. మూటాముల్లెలతో, పిల్లాజెల్లెలతో అప్పట్లు ముప్పట్లతో ఐదారు మైళ్లు కొండెక్కిపోవటం అదొక అహ్వాయనుభవం. ఆ రెండుగంటలో మూడుగంటలో శ్రమించి, కొండపైకి చేరుకోంగానే ఏదో అనిర్వచనీయమైన ఆనందం మనలో కలుగుతుంది. మరోహరమైన అస్వాస్థ్యాలు మాసిపోయేవి కావు, మధురాంపదురమైన ఆ అనుభవాలు మరుపుతగిలేవికావు.

* * *

ఘాటురోడ్డు పడటం వలన ఘనస్తుత్యం కలవాళ్ళకు ఈ విధంగా నష్టం. కొండపైకి యాత్రికుల సాహసులు మోసుకు వెళ్ళేవాళ్ళూ, డోలీల మోతగాళ్ళూ మొదలైన కొన్నివేలమంది కూలివాళ్ళకు ఈ మోటారు రోడ్డు జీవనాలు పోగొట్టిందని చెప్పవచ్చు. ఈవిధంగా కొన్నివేలమందైనా శరీరశ్రమవల్ల జీవనాధారాలు కోల్పోవలసినవా రౌతారు. ఈ కష్ట, నష్టాలమాటేమైనా, అతిశయసంఖ్యాకులైన భక్తజనులకు శ్రీ వేంకటేశ్వరుడు పూర్వంలాంటి సులభుడైనాడన్న విషయం నిర్వివాదం. ఈ మహోపయోజనం ముందు తక్కిన కష్టనష్టాలు లెక్కలోవి కావు.

* * *

పూర్వంలాంటి వేంకటేశ్వరుడు సులభుడైనా దన్నాను. నిజమే. కాని, సర్వజనసులభుడుమాత్రం కాలేదు. కులవివక్షత లేకుండా విగ్రహారాధనలో విశ్వాసంగల హిందువులు యావన్మందికీ ఈ కలియుగ ప్రత్యక్షదైవం ఆరాధ్యుడైనప్పుడు కదా ఆమాట అనవలసింది. ఏవైతే తిరుపతి సర్వజనసేవ్యమై వేంకటేశ్వరుడు యావత్తు హిందూ సంఘానికీ దర్శన మిస్తాడో అనాడు తిరుపతిక్షేత్ర చరిత్రలో సువర్ణయుగం ప్రారంభమౌతుంది. వైఖానస ఆగమా లిందుకు అనుమతించవంటారా, ఈ ఆగమా చరణకు మూలపురుషుడైన శ్రీ రామానుజుడు హరిజనులతో సహా ప్రజలు యావన్మందికీ బహిరంగంగా రిడుమంత్రోపదేశం చెయ్యలేదా? అంతకంటె విప్లవకరమైన సంస్కారమా యిది?

* * *

హిందువులు అన్నివర్ణాలవారికీ తిరుపతి దేవాలయంలో ప్రవేశం అనుమతించడం చేత తిరుపతిక్షేత్ర ఔన్నత్యం మరింత ఎక్కువౌతుందని నా దృఢమైన నమ్మకం. ఇంతెందుకు, మొన్న మద్రాసు గవర్నరు కొండెక్కి వచ్చి (కొండపైకి వెళ్ళేందుకు గాను గవర్నరుగారు చర్మపు బూటును వదిలి, ప్రత్యేక రబ్బరుపాదరక్షలను వుపయోగించారు!) సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరుడి గోపురంముందు విలిచి, మనస్సులు లాగుతున్నా, లోపలికి అడుగుపెట్టలేక, నిస్సహాయుడైనప్పుడు ఆయనగారి మనస్సు ఎంత పరితపిస్తుందో నే నూహించగలను. మతాంతరుల విషయమే ఇట్లావున్నప్పుడు హిందువులని చెప్పుకొను హరిజనులభావా లడిగవలెనా? అస్పృశ్యత, అదృశ్యతాని చూసవలసినదైన పిట్టుబాట్లు భగవంతుణ్ణికూడా బంధించివేయవలసినందేనా? అక్కగంపవారికి ఆచారంలో పనేమి?

* * *

చాలా దివ్యక్షేత్రాలను సందర్శించాను గాని శ్రీ తిరుపతి వేంకటేశ్వరుడివంటి దివ్యసుందరవిగ్రహం మరొకటి నేను చూడలేదు. భక్తజనులపైన శ్రీ వెంకటేశ్వరుని దివ్యప్రభావంమాట అలా వుంచండి. అసలా మూర్తి ఎంత జగన్మోహనం! సర్వలోకసమ్మోహనమైన ఇలాంటి దివ్యరూపాన్ని నిర్మించిన శిల్పి ఎంతటివాడో గదా! తిరుపతి దేవస్థానంలో నెలకొనివుండే మూలవిరాట్టు శివుడా, విష్ణువా అన్న విషయం ఇప్పటికి చెయ్యెండ్లక్రిందటే ఉదయించిందనీ, శ్రీ రామానుజులవారు యాదవరాయల ఆస్థానంలో ఈ వివాదాన్ని పరిష్కరించి, తిరుపతి దేవాలయంలోని మూలవిగ్రహం శివుడు కాదు, కేశవుడే నని తీరుమానం చేసినారనీ ఇతిహాసం కద్దు. ఈ శివ, కేశవ వివాదంమా తెలాపున్నా, నేచూడగలిగినంతమట్టుకు నాకు వేంకటేశ్వరుడి విగ్రహంలో పురుషుని సౌందర్యాన్ని మించిన అలివేలు శ్రీ రాదుదేవరల అగుపించింది. పదపడి వివారించగా, తిరుపతి వేంకటేశ్వరుని విగ్రహం మొదట్నుంచీ శక్తివిగ్రహమనే వాదంకూడా వర్ధనని విన్నాను. శైవంగానీ, వైష్ణవంగానీ, శాక్తేయమేగాని పురుషమోహనమైన ఆవిగ్రహం మైలాల నిలబడ్డ కాచ్చేవా నారుపువ్వులరలించింది, చిక్కువానేక పుణ్యజన్మములు వంచినట్టు తోచినవి. ప్రియమన పావనుడైన ఆ మూర్తికి నా అశ్రు అంకితమైంది.

హాయీ, హాయీ, అనుకంగాయీ,
చిన్నవాండ్లను గాయి, శ్రీవేంకటేశా!

రాజు.

జిన్నాతో తెగతెంపులు కాలేదట

వదంతి నిజంకాదని రాజాజీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిలు 19:

జిన్నాగారితో జరిపిన రాయబారాలు తెగతెంపులైపోయినట్లుకదా అని ప్రశ్నించగా రాజగోపాలాచారిగారు ఇలా సమాధానం చెప్పారు. "అబ్బేకాదు; అందులో నిజం లేదు" జిన్నాగారితో తన రాయబారాలు ఏ విధంగా జరిగిందీ రాజాజీ ఎన్నిప్రశ్నలు వేసినప్పటికీ తెలియజేయలేదు. "నేనుచెప్పిన విషయం ఇదివరకే పత్రికలలో ప్రకటితమైంది. చెప్పదగిన భలితం లేదని ఇదివరకే చెప్పాను. పరిస్థితిని స్పష్టపరచడానికి ఇది చాలు."

అస్సాం యుద్ధగమనాన్ని గురించి ప్రశ్నించగా రాజాజీ యిలా అన్నాడు:- "ఇండియాపై దండయాత్ర జరుగుతున్నదని ఎవరూ అనుకోనక్కరలేదు. ఆక్రమిత భూభాగాన్ని రక్షించుకోడానికి జపాన్‌వారు ఇంఫాల్ రంగంలో ఈపాట్లన్నీ పడుతున్నారు. ఎవరూ భయభ్రాంతులు కానక్కరలేదు. విపరీత ధరలకు బంగారం కొనవలసరంలేదు."

రాజాజీ ఢిల్లీలో నెలరోజులపాటు మకాంవేసి మద్రాసుకు ప్రయాణమై వెళ్లబోయేముందు ఈ విషయాన్ని తెలియజేశాడు.

అట్లాంటిక్ ప్రణాళిక: అక్షరాజ్య భూభాగాలు

కామన్స సభలో ప్రశ్నలు

లండను, ఏప్రిల్ 19:

కామన్స సభలో ఈ రోజు "అట్లాంటిక్ ప్రణాళిక"ను గురించి చర్చ వచ్చింది. లిబరల్ పక్ష సభ్యుడు మానర్, విదేశాంగమంత్రిని ఒక ప్రశ్న వేశాడు. అక్షరాజ్య భూభాగాన్ని అంతర్జాతీయ భద్రతకు అనుగుణంగా మార్చుకోడానికి అనుమతించని ఎట్టి ఒడంబడికనూ మిత్రరాజ్య ప్రతినిధులు చేసుకోలేదు కదా అన్నదే ఈ ప్రశ్న.

విదేశాంగ మంత్రి తరఫున రిచర్డు లా సమాధానంచెబుతూ ఇల్లాంటి ఒడంబడిక ఏదీ జరగలేదని అన్నాడు.

ఈప్రశ్నలో ఉదహరించిన విషయం అట్లాంటిక్ ప్రణాళికకు ప్రతికూలంగాదా అని కామ్కకసభ్యుడు 'లైస్‌డేన్' ప్రశ్నించాడు

ప్రజల అనుమతితీసుకుండా ఏ సూభాగాన్నీ ఆక్రమించుకోకూడదని అట్లాంటిక్ ప్రణాళిక స్పష్టంగా చెబుతున్నదికదా అని జ

గోస్రిస్ లిమిటెడ్

ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)

మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ, ఎం. ఎ., ఆర్.ఎ., కొచ్చిన్ యువరాజు.

ఇనపనూళ్ళు, తీగ మేకులు, ఏనుగ, సింహంమార్కు మెరుసుకాగితములు, | యెమెరీ పేపరు, గుడ్డ, దేశీయబిరడాలు, వాసన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు, | సబ్బులు, క్షౌరపుకత్తులు, దువ్వనలు దొరకును.

వివరములకు:— వారణాశి పట్టాభిసీతారామయ్య, ఆంధ్రజిల్లాలన్నిటికీ, నైజాంరాష్ట్రానికును, జిల్లా సెల్స్ ఆర్గనైజరు, గోస్రిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

లివరజన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అపోషధ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని తగినంగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మ్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

SPK. 24 TG.

స్టాండర్డు ఫార్మ్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

కూడికకు, దాడుర్యానికి

ఎక్కువ కూరలను పండించి తినండి

ఒక అణాకు మీకు కావలసిన్ని కూరలు

ఈ రోజులలో పట్టణాలందు కూరలు ఎంత ప్రియంగా వున్నాయో మీకు తెలుసు. మునుపటిరంతె యిప్పుడు కూరల ఖరీదు, మీరువున్న పట్టణం బట్టి, రెండు రెట్లు, మూడు రెట్లు, ఇంకా హెచ్చుగానూ వున్నాయి కాని, మీరు అంత ఖరీదు పెట్ట నవసరంలేదు. ఇండియాలో సర్వసాధారణంగా వాడుకొనబడే కూరలను మీ దొడ్డిలో (పెరటిలో) పండించుకోవచ్చు. ఒక అణా అయినా పూర్తిగా ఖర్చు కాకుండా వీరో నాలుగో వందుకుపైగా పండించవచ్చు! ఇది మీకు తెలుసునా? అప్పుడు బజారు ముఖమైనా చూడకుండా మీకు, మీ కుటుంబానికి బోలెడు కూరలు అభించగలవు.

ఇప్పుడే మీరే ఎందుకు పండించకూడదు? మీ యింటి దొడ్డి (పెరడు) చాలా చిన్నదైనప్పటికీ మీరుతగినన్ని కూరలు పండించుకొని, బజారుకుపోకుండా ప్రతీనెల 15-20 రూపాయల మన్య కూడిక చేసుకోగలరు. తోటమాలి వద్దగాని, విత్తనాల వర్తకుని వద్దగాని మీకు విత్తనాలు సులువుగా లభించును. కాని; మీకు ఇందులో ఏమయినా చిక్కు వున్నట్లయితే, ఈ చిరునామాలకు వ్రాయండి :—

ది ప్రొవిన్షియల్ ఆర్గనైజర్, నేషనల్ వార్ ఫ్రంట్, డిక్టరీ హౌస్, మౌంటురోడ్డు, మెడ్రాస్.

లేక ది ప్రొవిన్షియల్ ఆర్గనైజర్, నేషనల్ వార్ ఫ్రంట్, మెర్కారా (కూర్గ్.)

లేక

ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, మెడ్రాస్.

CPU. 543-TG

మీ శరీరానికి, దుఖ్ఖంగా మీ పిల్లలకు, కూరలు చాలా మంచివి. ప్రతీవారూ రోజు వారటికి వీరో పదియవ వంతు కూరలు తినడం అవసరమని వైద్యులు చెబుతారు. అందువేత, మీరు డబ్బును కూడిక చేసుకో గలుగుటయే కాకుండా, మీ ఆరోగ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకో గలుగుతారు!

ఆంధ్రమహాసభ

గుంటూరు తీర్మానాల వివరణ

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావు యమ్. ఎ. గారి తులు వ్రాయుచున్నారు:—

గుంటూరులో జరిగిన కార్యకర్త సమావేశమువారును, స్థాయిసంఘము వారును చేసిన తీర్మానముల ననుసరించి ఆంధ్రమహాసభ సంస్థల నిర్మాణమునకు చక్కని మార్గ మేర్పరచడము జరిగినది.

సంస్థల ఏర్పాటు

బల్లారి మహాసభలో నిబంధనలు ఏర్పడిన తరువాత తాలూకాలికమైన కొన్ని చిక్కులు ఏర్పడినవి. ఆ చిక్కులు విడదీయడ మావశ్యకమైనది. కాబట్టి గుంటూరులో జరిగిన సమావేశములలో 3 తీర్మానములు జరిగినవి.

జిల్లా తాలూకా సంఘాలు

నవ నిబంధనలో కడపటివాక్యమును తాలూకాలికముగా 1945 సం॥ము ఫిబ్రవరి వరకు అమలుచేయడమైనది. అనగా మహాసభా సమావేశపు ప్రతినిధుల ఎన్నికలతో సంబంధంలేకుండా తాలూకా సంస్థలు ఏర్పడి కార్యనిర్వాహుల నెన్నుకొని కార్యక్రమము నిర్వహించుకొనవచ్చును. ఈ ఏర్పాటే గాక ప్రస్తుతము జిల్లాసంఘములు లేని జిల్లాలలో ఆజిల్లా స్థాయిసంఘసభ్యులు జిల్లాసంఘముగ ఏర్పడవలసినదని తీర్మానించడమైనది. ఈ రెండు మార్పులచే ఏ యెన్నికలలో కారణముగా ఆంధ్రమహాసభ సంస్థలు ఏర్పడవలసిన జరూరు లేకుండా అనుదిన కార్యక్రమానికిగాను గ్రామ సంఘాలు, తాలూకాసంఘాలు, జిల్లాసంఘాలు ఏర్పడి పనిచేయుటకు అవకాశము కలిగినది అనేక ప్రాంతాలలో జిల్లాసంఘాలు, తాలూకా సంఘాలు, గ్రామసంఘాలు ఇదివరలో నే ఉన్నవి. ఉన్నసంఘములవారు వెంటనే శ్రద్ధ చేసి ఇదివరలో చేరిన సభ్యులవద్ద క్రొత్త సం॥రానకు ఒక అణా చందా వసూలుచేసి తమసభ్యులు, కార్యనిర్వాహకుల జాబితాలతో కూడ ఇతర వివరములను జతపరచి ఈ కార్యాలయమునకు సాధ్యమైనంత త్వరలో పంపవలసినదని కోరడమైనది. క్రొత్త సభ్యులను విరివిగా చేర్చు ప్రయత్నములు చేయవలసిన గుంటూరు సభవారు చందా పంపకము గురించియు తీర్మానము చేసినారు. ఆంధ్రమహాసభ సభ్యత్వపు చందాలో చెరో 0-0-3 ల వంతున ప్రాథమిక సంస్థకు తాలూకా సంస్థకు, జిల్లాసంస్థకు, రాష్ట్రసంస్థకు, చేరవలెను. తాలూకాసంఘము లేనప్పుడు తాలూకాభాగము జిల్లాసంఘమునకు చేరవలెను. ప్రాథమిక సంస్థలవారు తమ భాగము 0-0-3 లు తమ వద్ద ఉంచుకొని మిగతా మొత్తము ఈ కార్యాలయమునకు పంపినచో ఆయా సంస్థల వారికి బట్టువాడా చేయబడును.

గాయకులు వగైరాల జాబితాలు

ఆంధ్రమహాసభవారు ఏర్పరచిన లేకిలోని ఉపసంఘమువారు చురుకుగా కార్యక్రమము నడుపుచున్నారు. ఆంధ్రదేశములో నున్న గాయకులు, వాద్యకులు, హరికథ సంపూర్ణ జాబితా వారికి కావలసియున్నది. కాబట్టి ఆయా ప్రదేశములలోనుండే ఇట్టివారి జాబితాలను ఆయా ప్రాంతీయ ఆంధ్రసభలుగాని స్థాయిసంఘసభ్యులుగాని మా కార్యాలయమునకు అందచేసిన యెడల మేము కృతజ్ఞుల మగుదుము.

తెలుగు బోధినులు

ఖరగ్‌పురములో రాష్ట్రీయ ఆంధ్ర విద్యాపరిషత్తువారు హిందీ, మరాఠీ, ఉరదు, అరబము, కన్నడము, ఫ్రెంచి, ఇంగ్లీషు, బంగాళీ ఈ భాషల మూలముగా తెలుగు నేర్పుటకు బోధినులను ప్రవేశపెట్టియున్నారు. ఈ సం॥రము మే ఆఖరులోపుగ వ్రాతప్రతులు వారికి చేరవలెను. ఉత్తమమైన బోధనలకు బంగారుపతకము లిచ్చవలసియున్నారు. ఒక్కొక్క భాషలో అరంభ, మధ్యమిక, ఉత్తమ దర్జాలుగ మూడేసి భాగములుగ ఈ బోధన అందవలెను. వ్రాతకు దలచుకొనిన మిత్రులు ఖరగ్‌పురమునకు రాష్ట్రీయ ఆంధ్రవిద్యాపరిషత్ కార్యదర్శి సి. వి. రావుగారితో ఉత్తర ప్రత్యుత్తరములు సమపరచవలెను.

గుంటూరు జిల్లాబోర్డు పునర్ధరణ

బీరాల, ఏప్రిల్ 18.

గుంటూరు జిల్లాబోర్డు తరిగి రాబోవు జూన్ మాసారంభంలోపల పునర్ధరించుటకు ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరి. బోర్డుకు 12 మంది సభ్యులు ప్రభుత్వమువారు నియమించవలెనని, అందుకు సభ్యుల పేర్లను సూచించమని ప్రభుత్వమువారు గుంటూరుజిల్లా కలెక్టరుగారిని కోరినట్లు, నియమింపబడిన సభ్యులు బోర్డు అధ్యక్షుని ఎన్నుకొందురని తెలియుచున్నది. స్వ. వి.

గుంటూరు వాణిజ్య సంఘానికి భవనము

భూమి ఇచ్చు విషయమై జిల్లాకలెక్టరు సానుభూతి

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, ఏప్రిలు 18:

ఈ దినము ప్రాతఃకాలము గుంటూరు ఇంటియను చేంబరు ఆఫ్ కామర్స్ (భారతీయ వాణిజ్యసంఘం)గారు, జిల్లాకలెక్టరగు శ్రీయుత టి. భాస్కరరావు నాయుడు ఐ. సి. యస్. గారికి విందొసంగిరి.

తేనీటివిందు అనంతరము. శ్రీ వి. వి. పున్నారావు, ఎం. ఎల్. సి. (వాణిజ్య సంఘపు అధ్యక్షులు) తమస్వాగతముంగీకరించిన శ్రీ భాస్కరరావుగారికి, వాణిజ్య సంఘము తరపున కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించారు. తమ వాణిజ్యసంఘమునకు ప్రత్యేకభవనము లేదనియు, గుంటూరుపురపాలకసంఘములో మంజూరుచేయబడిన స్థలము త్వరలో ప్రభుత్వము వారిచే యిప్పించవలెనని కోరారు. వాణిజ్యసంఘం తరపున జిల్లాఆహారసంఘములో తాలూకా ఆహారసంఘమునకు గుంటూరు జ్యూరీబోర్డులో ప్రాతినిధ్య మివ్వవలెనని కోరారు వర్తకులకు త్వరగా "పరిమిట్ల"ను యిచ్చునట్లు చేసిన యెడల ఆహారపదార్థముల రవాణా దినమతి సులభముగా జరుగునని, తదితర విషయములు విన్నవించారు.

కలెక్టరుగారి జవాబు

శ్రీ భాస్కరరావునాయుడు ఐ. సి. యస్. కలెక్టరు తమకు చేసిన సన్మానమునకు కార్యదర్శి డా॥ రాచపూడి సుబ్బరావుగారికి, సభ్యులకు వందనము లర్పించుచు భవనము నిర్మాణమునకు కావలసిన మ్యునిసిపల్ స్థలమును తప్పక త్వరలో వచ్చునట్లు చేయుదు మని చెప్పారు. ఆహార సంఘములో తప్పక వాణిజ్య సంఘమునకు ప్రాతినిధ్య మిస్తామని చెప్పారు.

గుంటూరు జిల్లా బోర్డు జూన్‌లోపున నిర్మాణము జరిగితే, వాణిజ్యసంఘమునకు బోర్డులో ప్రాతినిధ్యము యివ్వవలసిన విషయమును గూర్చి ఆలోచించెద మని చెప్పారు.

కాని గుంటూరు జిల్లా బోర్డు పునర్నిర్మాణ విషయము గాని, నామినేషను చేయు సభ్యుల విషయము గాని, పత్రికా ప్రతినిధులు హాజరియుండుటవల్ల దేనిని చెప్పజాల నని కలెక్టరుగారు సూచించిరి "పరిమిట్లు" విషయముగాని యితర విషయము గాని తగిన విధముగా సహాయము చేసెద మని సెలవిచ్చారు.

వందనములతో సమావేశము ముగిసెను. ఈ సమావేశమునకు శ్రీయుతులు ఆలపాటి నాగయ్య, మద్ది సుబ్బరావు, రా॥ బి॥ తెల్లాకుల జాలయ్య, అరవపల్లి వెంకట్రావు, డా॥ సి. హనుమంతరావు, రాచపూడి సుబ్బరావు, తదితర ప్రముఖులు విచ్చేశారు.

గుంటూరులో దొంగతనము

ఇటీవల గుంటూరు పట్టణమైన బజారులో చాల దొంగతనములు జరిగినవి. మన్నవి గ్రామాలనుండి పప్పు, నెయ్యి, కర్రలనుండి గాని ఎక్కువగా దొంగలు ఆహారధాన్యాలు దొంగిలించుచున్నారని వర్తకులు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు, పోలీసుసంఘ భవనములో ఈ విషయమై చర్చ చేశారు. ఈ దినము శ్రీ భాస్కరరావు, కలెక్టరుగారికి యీ విషయములు తెలియజేశారు.

గుంటూరులో రేషనింగ్

గుంటూరులో బియ్యపు రేషనింగు తప్పక జూను మొదటివారంలో ప్రవేశపెట్టవలసి తెలియుచున్నది. రేషనింగు ఆఫీసర్లు స్వేచ్ఛగా తమ పనులు పూర్తిచేయుచున్నారు. రేషనింగ్ ఫారం యేర్పాటుగా పూర్తిచేయవలెనో, ఆ విషయమునుగూర్చి సినిమాలలో ప్రదర్శించుచున్నారు.

దేశభక్తునకు అనంతపూరుజిల్లావారి సన్మానం

అనంతపురం, ఏప్రిలు 18

శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు మీ 14 వ తేదీన అనంతపురం వచ్చునపుడు వారికి జిల్లా తిరుగుబాటు సన్మాన మొకటి రూ 1116 సమర్పింపజిల్లాలోని ప్రముఖులు తమ ఏర్పాటులు గావిస్తున్నారు.

విజయవాడ కోఆపరేటీవు బ్యాంకు

బెజవాడ, ఏప్రిల్ 16:

విజయవాడ కోఆపరేటీవు సెంట్రల్ బ్యాంకు జనరల్ బాడీ మీటింగు శ్రీ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతన సమావేశమై వారి కార్యక్రమము జరిగెను. అందు 1942-43 సం॥రమున లాభకరమగుటకు 739-1-0 లను రిజర్వుగా నిధికి చేర్చి ఆ మొత్తమును కస్తూరిరాయుగారి స్మారక నిధికి ఇచ్చుటకు తీర్మానించిరి. ఇండియాలోని సహకారసంస్థలలో ఈ నిధికి విరాళము లిచ్చిన సంస్థలలో మొదటిది విజయవాడ సెంట్రల్ కోఆపరేటీవు బ్యాంకు అయియున్నది.

పరువునష్టపు దావా

'ఆంధ్రప్రజ' ఎడిటరు నూరురూ॥లు యిచ్చుకోవలసినదిగా తీర్పు

నెల్లూరు, ఏప్రిల్ 17:

నెల్లూరులో "ఆంధ్రప్రజ" ఎడిటర్ యం. యస్. మూర్తిగారు "సివిల్ లిబర్టీస్" అను హెడ్డింగుతో "రాబిన్ రెడ్డి" అను విలేఖరి పంపినట్టు 28-2-43 తేదీని ప్రకటించుకొనిన వ్యాసములో—ఆలిండియా సివిల్ లిబర్టీస్ అధ్యక్షుడు, సివిల్ లిబర్టీస్ పత్రికాధిపతి అయిన శ్రీ కాళ్లపూడి ఆదిశేషారెడ్డిగారిని వ్యక్తిగతముగను అధ్యక్షులుగను, సంపాదకులుగను, పేర్కొన చేయుచు తనపత్రికలో (ఆంధ్రప్రజ) ఒక వ్యాసము ప్రకటించినందుకుగాను శ్రీ ఆదిశేషారెడ్డిగారు యమ్. యస్. మూర్తిగారిపైనను, ప్రింటర్ శ్రీ మరుపూర్ పిచ్చిరెడ్డిగారిపైన నష్టపరిహారము కోరుతూ 100 రూపాయలకు నెల్లూరు మునసబ్ కోర్టులో దావా తెచ్చిరి. పిచ్చిరెడ్డిగారు వారికి విచారము తెలిపినందున, వారిపిచ్చిరెడ్డిగారిని వదలివేసిరి. ఎడిటర్ మూర్తిగారు నష్టపరిహారముక్రింద శ్రీ ఆదిశేషారెడ్డిగారికి నూరురూపాయలు యిచ్చుకోవలసినదిగా మునసబ్‌గారు తీర్పు చెప్పిరి.

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 18:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. శ్రీ కె. అచ్యుత రామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలు కేసులో, ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు సాక్షిగ 14, 15, 17 తేదీలలో విచారించిరి.

పాత జరిమానాల రసీదుబుక్కు, జరిమానాల రెమిటెన్సు రిజిష్టరు కనిపించనందున కొత్త పుస్తకములను తిరిగి పెట్టితిమని సాక్షి చెప్పెను. ముద్దాయిలయొక్క పాడి అక్షరములను, సంతకములను సాక్షి గుర్తుపట్టెను. 12-7-41 తేదీ No 6908 నెంబరు దొంగచెలానును చూపించగా ఆ చలానా మీద వ్రాయబడిన దస్తూరి బకటవముద్దాయి దస్తూరివలె ఉన్నట్టు కనిపించుచున్నదని సాక్షి చెప్పెను.

ఈ చలానాసందర్భమున స్వామినాథన్ గారి వకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు రోజు పిటీషనును స్పెషలు మేజిస్ట్రేటుగారిద్వారా ఖారీజు చేసెను. ప్రాసిక్యూషన్ 115 వ సాక్షి శ్రీ వీ. ఉద్దండరామన్ పిల్లగారు దొంగచెలానులు ఏమియు బకటవముద్దాయి దస్తూరిలో లేవని వారి వాగ్మూలములో చెప్పగలనియు, ఆ సందర్భములోనే యీ చెలానులు దస్తూరి తెలుపుటకు పంపవలసి యున్నదనియు కోర్టువారికి తెలియజేసెనని యు, న్యాయశాస్త్ర విధులకు లోబడి రెండవముద్దాయి వప్పుకొన్నను వారి దస్తూరి రుజువుచేయవలసి యున్నదనియు, అది లాంఛనముగా చేసెదమని సరకారు ప్రాసిక్యూటరు తెల్పగలనియు, ఆ ప్రకారము ప్రాసిక్యూషన్ వారు కోర్టుపై నా ప్రశ్నకుటవలన బకటవముద్దాయికి నష్టము వాటిల్లునని యు పిటిషనులో శ్రీ అవసరాల రామారావుగారు వ్రాసిరి.

ఈ పిటిషనును స్పెషలు మేజిస్ట్రేటు గారు కొట్టివేసిరి.

ఈ సాక్షి క్రాసుపరీక్ష 17 వ తేదీ వాయిదాకలదు ముగిసెను. (స్వ. వి.)

గోదావరి పుష్కరం: వాలంటీరులు కావలెను

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 18:

గోదావరిపుష్కరము కమిటీ గౌరవ కలక్టరుగారు అధ్యక్షులు, రాజమండ్రి కలక్టరుగారు ఉపాధ్యక్షులుగ నున్నారు సంఘమువారు వాలంటీరుదళమునకు అర్హులైనవారు శ్రీ ముత్తుగి అయ్యన్నపాత్రుడు బి. ఏ. బి. యల్. గారిని నియమించిరి. శ్రీ అయ్యన్నపాత్రుడు పుష్కర గదర్భములో 500 మంది వాలంటీరులు కావలెనని విజ్ఞప్తి గావించిరి. (స్వ. వి.)

కర్నూలుజిల్లాలో బస్సు ఛార్జీల నిర్ణయం

నంద్యాల, ఏప్రిల్ 15:

ఈ జిల్లాయందలి మోటారుబస్సులలో ప్రయాణీకులవల్ల తెలియజేసిన ఫిర్యాదులకు గాను ఛార్జీలను సవరించుటకు అధికారులు సమకూడి చేయు మండలిలో అధికారులు సమావేశమై, పైలు 1 కి 6 పైసలకంటెను ఎక్కువగా టికెటు వసూలుచేయకూడదని విద్యార్థులకు సగం ఛార్జీలు నిర్ణయించి బస్సుయజమానులకు దలియపర్చియున్నారు. ఘాటు పద్నాలుగు మాత్రము పైలు 1 కి 8 పైసల ప్రకారము టికెటు నిర్ణయింపబడినది.



తెంపులేని కార్యకలాపం: ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాకు వ్యాసాలు వ్రాస్తూవుండే "ఆటోలిక్స్" ఈ మధ్య సెంట్రల్ మెడిటరేనియన్‌లో జరిగిన ఒక నౌకాయుద్ధంలో తాను ప్రత్యక్షంగా చూచిన ఒక విషయాన్ని గురించి వ్రాశాడు. ఈ ప్రత్యక్ష కథ అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ వారి విఖ్యాతవిలేఖరి ఫ్రిస్టన్ గ్రోవరును గురించి నది—ఈయన ఇప్పుడు ఇండియాలో ఉన్నాడు. "ఆటోలిక్స్" ఇలా వ్రాశాడు: గ్రోవర్ ప్రయాణం చేస్తూవున్న డిస్ట్రాయరు, దాని చిన్న ఫిరంగులతో ఇటాలియను యుద్ధనౌకను ఎదుర్కొన్నది. యుద్ధం పగలంతా జరిగింది, అత్యద్భుతంగా సాగింది. "సరిగా 4.30 గంటలకు అడ్మిరల్ వియాన్ నౌకనుంచి 'అందరికీ టీ యివ్వండి' అనే సిగ్నల్ వచ్చింది. యుద్ధంలో విరామం లేదు, కాని, టీ సరఫరా చెయ్యడంవల్ల మొత్తంమీద, పూర్తిగా నిలదొక్కుకొనే శక్తి, మామూలు పరిస్థితి తిరిగి నెలకొన్నది."

మనుష్యులయొక్క ధైర్యసాహసాలు అధికంగా అవసరమయిన పరిస్థితులు ఏర్పడ్డ ప్రతి యుద్ధరంగదనుంచీ, సంయుక్తరాజ్యాల సైనికులకు టీ కలిగిస్తూవున్న ఆశ్చర్యకరమైన ఉపయోగాన్ని గురించిన నిజకథలు తెలుస్తున్నవి. శాంతి సమయంలో వలెనే, యుద్ధసమయంలోకూడా టీ నిరపాయకరము, ఉపయోగకరమయిన ఉత్తేజకము అని దాని సాటిలేని విలువ ఋజువు అవుతున్నది.

ఒత్తిడిగా ఉన్న సమయాలలో

త్రాగండి ఇండియా టీ

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రచారంపబడినది

LK 28

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది

ఉత్తేజకరమైనది

నేదదీర్చును



జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTR 28



మీ అడ్రాసు వ్రాయుచు అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు: లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(మరి సాలుకొరకు పాలసీ కాదాలు జరగలేదు కావించండి.)

అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా

మొత్తం ఆస్తులు	2-1/2	"
జీవిత ఫండ్	2-1/3	"

ఇవి గల అంశాలు వ్రాయుట కలదు.

మీ పాలసీకు సంబంధించిన విషయము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. శేషగిరి, ఎం. ఏ., మేనేజింగు డైరెక్టరు.

లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

4/105, అన్నా సాలై, మద్రాసు.

చిత్తూరు జిల్లా ఉపాధ్యాయులసభ

తిరుపతిలో నవమ వేశం

తిరుపతి, ఏప్రిల్ 15:

చిత్తూరు జిల్లా ఉపాధ్యాయుల సంఘ (డ్డు) వార్షికమహాసభ ఈ దినము తిరుపతి దేవస్థాన ఉన్నతపాఠశాలలో మదరాసు సెంటు కేథ్రిల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. సదరాజన్ గారి అధ్యక్షతక్రింద జరిగింది.

తిరుపతి దేవస్థాన ఉన్నతపాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. యస్. రాంరెడ్డిగారు, ఉపాధ్యాయ ప్రతినిధులకు స్వాగతమిచ్చారు.

దేవస్థాన శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యాపరిషత్తు డైరెక్టరు శ్రీ పి. రామానుజస్వామిగారు మహాసభను ప్రారంభించిరి.

చిత్తూరుజిల్లా ఉపాధ్యాయ సంఘమునకు ఈ క్రిందివారు కార్యవర్గసభ్యులనున్నారు:

అధ్యక్షులు: శ్రీ యం. యస్. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. కృష్ణారావు, శ్రీ జి. వి. వి. వేణుగోపాలం, కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శులు శ్రీ యస్. యస్. రంగారావు, శ్రీ సామి దాదాస్, శ్రీ యస్. వి. రెడ్డి

దక్షిణభారత ఉపాధ్యాయ సంఘమునకు ప్రతినిధి, శ్రీ యం. యస్. విల్లియమ్స్.

వి. వి.



రక్షణ సాధనము

1943 లో అసాధారణమైన అంటువ్యాధి యేర్పడి వరదలువచ్చినవి. సారవంతము లైన ధాన్యములు జలమయములైనవి. ప్రజలు చెట్టుకు లేక అల్లాడిరి. ఇండియాలో దాదాపుగా యీవిధంగా జరిగింది. అత్యధికమైన మెట్టభూములకు సూచన కు దుర్గతి తప్పలేదు. ఇట్టి అపాయకరములకు, బెంగాలు, దక్షిణయిండియా తరచుగా గురియగుచుండును.

ఇట్టి ఉపద్రవములు కలుగకుండ నివారించుటానికి శాస్త్రము, యింజనీరింగ్ చాలమట్టుకు తోడ్పడినప్పటికీ, ఒక వ్యక్తి యొక్కయు ఆతని కుటుంబము యొక్కయు దుస్థితిని బాపుటకు పేరొందిన కంపెనీవారి యిన్సూరెన్సు పాలిసీ మాత్రమే అక్కరకువచ్చును. వరదల సమయంలో పాలిసీహోల్డరుకు బదు యిన్సూరెన్సు పాలిసీ రక్షణ సాధనంగా ఉపకరించును.

రూబీజనరల్‌లో మీరు ప్రీమియం చేయించుకొన్న యెడల, మీకు యీ ప్రమాదనివారణమునుగ్రహించుటకే కాక, యీ కంపెనీవారు తమ పాలిసీహోల్డరుల సౌఖ్యమునుగ్రహించుటకు లభించును.

రూబీజనరల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

జీవితం, అగ్ని, నావికా ప్రమాదములకు పరిమితమైన భీమా వ్యాపారము నిర్వహించును.

మైసూరు బి. ఎం. కిర్లాగారు

నిజనివాస ఆఫీసు -8, రాయల్ మెట్రోపోలిటన్ మేన్షన్స్ కలంబో

మద్రాసు ఆఫీసు -337, లింజీచెట్టీ స్ట్రీట్ మద్రాసు.

కోయంబత్తూరు సబ్ ఆఫీసు - పి. ఎ. రామచంద్రగారు, ఆఫీసర్ ఇంచార్జి, రైల్వేస్టేషన్ రోడ్

C.B.S. ANAEMIA CURE (REGD)

"నీవ్యాధికి (పాండువు, ఉబ్బు, గుండెదడ, రక్తహీనత, అజీర్ణము) యీ

సి. బీస్.

ఎనీమియాక్యూర్

తప్ప వేరు ఔషధము లేదని డాక్టరులందరూ చెప్పుచున్నారు."

DHANVANTARY OUSHADHALAYAM COCANADA

పోడిమితో సరియైన బిడ్డల ఆహారము

నాణ్యతలో సాటిలేని, దక్కించలేని కలుపు పక్కరలేదు. పాడి పిల్లలో కలిపిన చాలును. అందువలన యిది మీరు కొనవలసి వచ్చి, పోషకమైన బిడ్డల ఆహారము.

Sunshine గ్లాక్సో

మీ పిల్లలందరికీ ప్రత్యేకమైన చేయబడుచున్నది.

సన్‌షైన్ ఫుడ్స్ లిమిటెడ్ G5

ఉచితముగ మీకు కావలసిన తృప్తిగల 4 అడాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు దిగువనుమరియు పంపవలసిన చిరునామా. డా. జి. ఫాక్టర్ అండ్ కో, లిమిటెడ్., పోస్టుబాక్సు నం. 2 2 బొంబాయి

కోహిమా ముట్టడి

1 వ పేజీ తరువాయి

అక్కడ్నుంచి తోలెయ్యడానికి మనసేనలు ఎత్తివల్లియు వాడు పురుమురి మీద్దు మీదుకు వచ్చారు. మనం ఇహ వెనక్కి తగ్గక తప్పలేదు. అంతటితో మనం తగ్గి పారిపోతుంటామా. మళ్లీ ఇవాళ పురుషం పెద్దలనూ పట్టాము. అప్పటికీ, పరంజామా నూగూ వాచేస్కొంచుకునిరామానాచ్చాం. బిషన్‌పూర్ రంగంలో అన్నిచోట్లనూ శత్రువు ఎంతో పోరాటపూర్వకమైన పృథా పుచ్చుకుంటున్నాడు. వానికి తిండికి కొంత కటకటగానే వుందనటానికి మనకు కొన్ని నిదర్శనాలు వున్నాయి. బిషన్‌పూర్‌కు పశ్చిమాన కిల్పార్‌పాయే రోడ్డుకు దక్షిణాన ఒక కొండకై తీవ్రంగా పోరు సాగుతోంది. రెండురోజులుగ ఇది చేతులు మారుతోంది. 17-వ తేదీ రాత్రి జపాను విమానాలు మనపైకి వచ్చి బాంబులు వేశాయి కాని వాని దాడిని తిరుగగొట్టేశాం.

ఇంఫాల్ పోరాటం

ఇంఫాల్‌కు ఈశాన్యాన టాంకుబలగంతో మన పదాతిదళం ఇంకా ముందుకు పోయినది. 17-వ తేదీన కొన్ని చిన్న శత్రుదళస్థానాలను పట్టుకున్నది. కోహిమా రంగంలోమటుకు మార్పులేదు.

మోగాంగ్‌లో యీ (ఉత్తరబర్మా) సైనాసేనలు లాంక్రోనదిని చేరి శత్రు శిబిరంగిమోతలను ఆరికట్టినయి. వాంగజ్రీలో 22 వ సైనాసేన శత్రుసేనలతో తలపడింది.

ఆరాఖాన్ రంగంలో ఏప్రిలు 18 ని మాంగ్డా బూతిడాంగ్ రోడ్డుకు దక్షిణంగా మనసేనలు గస్తీకార్యాలు సాగించినయి. మాయూ శ్రేణుల్లో రోడ్డును చేరవచ్చిన శత్రుసేనలను వెనక్కి తరిమివేశాం. కలడాన్‌లో శత్రువుతో పోరుసాగుతూనే వుంది. అని అగ్నేయ ఆసియా కమాండు ప్రకటన తెలుపుతోంది.

దేశకాల పరిస్థితులకు ప్రాధాన్యం ఇవ్వక తప్పదు

14 వ సేనతో వున్న పరిశీలకుడు ఇట్లా వ్రాస్తున్నాడు:—

దేశకాల పరిస్థితులకు మనం యెంత ప్రాధాన్యం ఇస్తూన్నా ఇంఫాల్ రంగానమనసేనలు పూరిశే కూర్చుంటాయనే మాట సర్వత్ర. ఇంఫాల్, కోహిమా రంగాల్లో అన్ని వైపులూగూడా శత్రువు ఎల్లా ప్రవేశిద్దామా అనే తొంగిచూస్తున్నాడు. అన్ని వైపులా తట్టిచూస్తున్నాడు. మన వ్యూహం ఎక్కడ బద్దలౌతుందా అని 770 చ్ మైళ్ల రంగాన రాత్రిం బవళు వెదుకుతున్నాడు. ప్రతిచోటాగూడా భీకరంగానే యుద్ధాలు జరుగుతున్నయి. ఇంఫాల్ మైదానంలో అడుగుపెట్టిన శత్రువును కిందే తొలిసారి. బంగాల్ లాకనదీప్రాంత మైదానంలో దక్షిణముఖంగా శత్రు సంచలనం కనిపెట్టి మన సైనికులు ఫిరంగులు పట్టించారు. మన విమానాలు వానిపని పట్టించినయి. వానికి కొండలే దిక్కయినయి.

శత్రువు వచ్చినా కచార్ వాసులు చలించలేదు

సిల్చార్, ఏప్రిలు 17:

కచార్ డెప్యూటీ కమిషనరు యీ క్రింది ప్రకటనచేస్తున్నాడు:— యుద్ధరంగానికి యింత సన్నిహితంగా వున్నా కచార్ జిల్లాలో పరిస్థితులు యథా తథంగానే వున్నయి. మాకు కొన్ని విమాన దాడులు వచ్చినయి. గాని, ఆస్తికిగాని, ప్రాణాలకు గాని అట్టేనష్టం కలుగలేదు.

అమెరికా సైనిక వ్యాఖ్యాత అభిప్రాయం

న్యూయార్కు, ఏప్రిలు 16:

అమెరికా న్యూయార్కు ట్రిబ్యూను సైనిక వ్యాఖ్యాత మేజరు జాన్ పీల్డింగ్ ఇలియట్ అస్సాం యుద్ధాన్ని గూర్చి ఇట్లా వ్రాస్తున్నాడు: ప్రత్యర్థి పరిస్థితులు మార్చబడుచుండటమే ఇరుపక్షాల వారు పుదేశ్యంగా కనిపిస్తోంది. గట్టిపెట్టిలతో గూడిన ఈ 600 మైళ్ల రంగంలో ప్రాంతంగా ఉభయ సేనలు కొంత ముందుకు సాగినవి. ఇంఫాల్ వైపుకు జపాను చేయుచున్న పురోగమనం తీవ్రనిరోధము పెదుర్కొంటోంది. వున్న సైనికసంఖ్యకూ, పరిస్థితి మార్గాలకుండే అవకాశాన్ని బట్టి ఈ సంఘర్షణయొక్క లక్ష్యం తాత్కాలికంగా పరిమితమైందే కనవచ్చు. శత్రుసేనలు దూరాన వున్న తమ కేంద్రాలనుండి దుర్గమమైన మార్గాల ద్వారా సప్లయిలను తెచ్చుకోవలసివుంది. మాయమే నం గూడ్ లనుండి వచ్చే మార్గాలు మిత్రవిమానదాడులకు గురియయి తీవ్రత తప్పవు.

అంతేగాక మనకు విమానబలాధిక్యత మొదట, దక్షిణ ప్రాంతాలకన్న ఇంఫాల్ ప్రాంతంలో కన్నా గమనం మందగించడానికి దోహదపడినట్లు అభిప్రాయం తో జపాను సంరంభం యిక్కడ తక్కువగానే వుంది అంటున్నారు.

బొంబాయి ప్రేలుడు

మరణసంఖ్య 347 కు పెరిగినది

బొంబాయి, ఏప్రిల్ 19.

నేను 7 శవములు కనబడుటచే, బొంబాయిలో గత శుక్రవారము జరిగిన ప్రేలుడు, అగ్నిప్రమాదములో మరణించిన వారి సంఖ్య 317 కు పెరిగినది. గాయపడిన యింకా 6 మందికి చికిత్స జరుగుటచే, గాయపడినవారి మొత్తం సంఖ్య 1805 కు పెరిగినది.

28 పౌండ్ల బంగారు ఖిడ్డీ మూడవ అంతస్థులో పడెను

బొంబాయి, ఏప్రిల్ 19:

ఇరవల బొంబాయినగరంలో ప్రేలుడు జరిగినప్పుడు 90 వేల రూపాయల కిమ్మతుకల 28 పౌండ్ల బంగారుఖిడ్డీ యొకటి ఒక భవనమునందలి మూడవ అంతస్థులోనికి వచ్చి పడెను.

ప్రేలుడు జరిగినప్పుడు 72 ఏండ్ల రిటైర్డు పార్సీ ఇంజనీరు ఒక భవనమునందలి 3 వ అంతస్థులో తన కుటుంబముతో కూర్చుండియుండెను. ఈ బంగారు ఖిడ్డీ నాల్గవ అంతస్థు కప్పుకుండి, మూడవ అంతస్థు కప్పుకుండి దూసుకొని, మందిరపుపాకాలో పడెను. అదేమో ఇంజనీరుకు తెలియలేదు. ఒయట జేమి జరగుచున్నదో చూచుటకొరకు భవనమును వదలి వెళ్ళెను. కూలిన భవనములచుట్టు మూగిన జనసమూహముల నాతెడు గాంచెను. తానన్న మూడవ అంతస్థు వసారాలో పడినదేమో పరిశీలించుటకొరకు తిరిగి వచ్చెను. అది రాయికాదు; ఇనుముకాదు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు మ్రగలిగియున్న మణుగు బంగారు ఖిడ్డీ అంటనే అతడు దానిని పోలీసుస్టేషనుకు తీసికొని వెళ్లి అధికారుల వశముగాంచెను. ఇంకా చాల మందికి బంగారు ఖిడ్డీలు కనబడియుండునని అనుకొనుచున్నారు.

అ. ప్రె.

భోపాలు నవాబు విరాళము

భూపాల్, ఏప్రిల్ 19:—

బొంబాయి అగ్నిప్రమాదములో నష్టపడినవారి సహాయార్థము స్థాపింపబడినిధికి భోపాలు నవాబుగారు 5 లేల రూపాయల విరాళ మొసంగియున్నారు.

అ. ప్రె.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 20:—

పేడుపెసర: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోర్టు గిడ్డంగులు) ప్రాత్తరకం పెసినపప్పు టిటా ఆపీసువె 71-12-0; 73 8-0 పేడుపెసర మూవె (ఇండ్లీసు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేర్పాటుతో వచ్చే 166-0-0 పెంకాయ మూవె 38పౌనుగల డబ్బా 1 కి 17-12-9 కొబ్బరి కాయలు (పిరోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడావేరి 95-0-0. 105-0-0; ఆముదము (బెల్ టిరెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇండ్లీసు కాండి 500 పౌనుగలకి 1 వ రకం 206-0-0;

చక్కెర: కాన్పురు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: పవరను 1-కి (దొరుకుధర) 52 8-0; పవరను 1 కి (విల్లరధర) 52-10-0 పెట్టా బంగారు తులం 75-8-0; గోల్డు మోహరు 1 కి 75-0-0; పీపు వెండి తులము 100 కి (రెడి) 138-8-0; తులంవెండి 1 కి 1-6 6.

ధాన్యపు ధరలు: పంజాబు పెసగలు 215 32-14-3; పంజాబుపెసగపప్పు 215 37-4-3 కందులు 205 పౌ॥ 32-0-9; ఉడ్డులు 225 పౌ॥ 32-0-9.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 20:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.99/21.00 జూలై 20.59/20.59; అక్టోబరు 19 87 19 88 డిసెంబరు 19 67/19 67 జనవరి 19.59/19.59 మార్చి 19 49 / 19 49 స్పాట్ సూదరు 21.58

నూలు (గరిష్టధర) 21.01
(కనిష్టధర) 20-78

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం నెల	20.85
నిన్న ,,	21 05
నేటి ముగింపు నెల	20 97
నిన్న	20 87

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, ఏప్రిల్ 20:

వెండి హాజరు	138-6-0
,, సెటిల్మెంటు వాయిదా	138-6-0
బంగారు హాజరు	74-14-0
,, సెటిల్మెంటు వాయిదా	74-14-0
పవరను	51-8-0

నేటి ప్రత్తిధర

బొంబాయి, ఏప్రిల్ 20:

మే వాయిదా	రు. 430
జూలై ,,	444
సెప్టెంబరు	452

రష్యా యుద్ధం

1 వ పేజీ తరువాయి

రష్యనులు శత్రుదళాల ప్రవేశములను, విరామలేని కార్యములను అరికట్ట ప్రయత్నించుకుంటూ కొట్టుతున్నారు గనక ఇక 24 గంటలలో సెబాస్టపోల్ సంగ్రామం పర్యవసానం తేలిపోవచ్చును.

లోవోవ్ పై దాడి

లండను, ప్రాంతంలో లోవోవ్ నగరంపై రష్యన్ విమానాలు రాత్రి దాడి జరిపినవి.

స్టానిస్లావ్ తూర్పున, దక్షిణాన రష్యనుబలములు మొండిగా పోరి శత్రువుటాంకులతో, కాల్బలముతో పెద్దఎత్తున కొట్టిన ఎదురు దెబ్బలను నిరోధించినవి.

కిషినెవ్ ప్రాంతంలో ముందుకు చొచ్చుకవస్తడానికి రష్యన్ దళములు తీవ్రప్రయత్నం చేస్తున్నవి.

కార్పేతియన్ కొండలద్వారా రష్యనులు పురోగమించకుండా, లోవోవ్ మీదకు సోవియట్ దళములు కెట్టకరాకుండా నివారించడంకోసం జర్మనులు ఈ ఎదురు దాడులు సాగించినారు.

క్షమించండి—

ఆరోగ్యానికి అంతశ్శుచి అత్యావశ్యకం



134 ANDREWS LIVER SALT

అంత్రుపోలివర్ సాల్ట్

ఆరోగ్యకర పదార్థము

వేరు, ప్రఖ్యాతి, ఐశ్వర్యం

ఫిలిం నటులుగా చేరి, పేరుప్రఖ్యాతి, ఐశ్వర్యం గడించండి. వివరాలకు 2 అడాల స్టాంపులతో వ్రాసుకొనుడు. 6(2-57)

E. A. ACADEMY,
P. Box No. 233, Lahore.

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు అమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
యూనివర్సల్ యేజన్సీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రదేశాల్లో ఎక్కడా ఏజంట్లు కావలెను.

స్వదేశీ ఆయిల్ మిల్స్ లిమిటెడ్.
బాంద్రా, బొంబాయి 15.
సేల్స్‌డిపో: 21, చేకర్ స్ట్రీట్, మదరాసు.

రైటు ఆనరబుల్ మార్క్విస్ ఆఫ్ జెట్‌లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్న స్వయం యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి పౌషధాలను సందర్శించితిని, వారు పౌషధాలను ఫ్యాక్టరీలో భారీగా తయారు చేయుటం చూచి చాలా ఆశ్చర్యపోతిని. మధురలాలు, పురాతన ఆర్యవైద్యశాస్త్రము పరిశీలించి ప్రశస్తమయిన పౌషధాలను తయారు చేయించుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకౌషధము గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి ధైర్యంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టరు రు. 4-8-0 అది నీళ్లకుపలె తెల్లగా నుండును.

అధ్యక్షుడు మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఢాకా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధురమోహన్, లాల్‌మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు

రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-0 చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు **రాయల్ స్టార్ వజ్రములు** చేసరిసైజు

కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1

కాట్లుపెట్టిన నగలు అర్థర్నుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్థర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు, షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

కోహినూరు వజ్రానికి సాటిలేనట్లుగానే కోహినూరు గాలిపటం, ఫిషింగు ట్వయినులు, కుట్టు దారములు గూడ శ్రేష్ఠతలో సాటిలేనివని మీరు గ్రహించగల్గుదురు.

విపరములకు:
నవూల్‌చంద్ లాలూచంద్,
జాయింట్ బిల్డింగు, పైధోని, బొంబాయి.
సాదర్ బజారు, ఢిల్లీ.

Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras